TGTEL/25/A2394

# ప్రజాక్షేత్రం

ప్రతి క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 03 | సంచిక: 120 | హైదరాబాద్ | సోమవారం 19-10-2026 | పేజీలు: 08



## ఎన్ హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత..

- జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్
- కొందరి ఉద్యోగులకు రూ.4,000 నుంచి రూ.5,000 వరకు జీతాలు తగ్గాయని ఆరోపణ
- సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక

2



## భారత్ మాకు ముఖ్య మిత్రదేశం

- రష్యా ఇంధన కొనుగోళ్లపై ఆంక్షల నుంచి భారత్‌కు తాత్కాలిక మినహాయింపు
- 60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్ ప్రభుత్వం
- భారత్ ఒక్కసారిగా మారడం కష్టమని అమెరికా వ్యాఖ్య
- భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని సంకేతాలు

2



2

## మహాదుర్గా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు

- భద్రకాళి ఆలయంలో నవరాత్రి వైభవం
- తెల్లవారుజామున నుంచే భక్తుల క్యూ
- మహాదుర్గా రూపంలో ఓరుగల్లు ఇలవేల్పు
- దర్శనం కోసం భారీగా తరలివచ్చిన భక్తులు
- భద్రకాళి ఆలయంలో ఆధ్యాత్మిక సందడి
- గంటపాటు వేచి ఉంటున్న భక్తులు
- వరంగల్‌లో దేవీ నవరాత్రి ఉత్సవాల సందడి
- సెలవు రోజు భారీగా భక్తుల రాక
- మహాదుర్గగా భద్రకాళి అమ్మవారి దర్శనం
- పరిసర ప్రాంతాల నుంచి భక్తుల రాక
- భక్తిశ్రద్ధలతో భద్రకాళి నవరాత్రి వేడుకలు
- ఉదయం నుంచే క్యూలైన్లలో భక్తులు
- నవరాత్రి వేడుకలతో వరంగల్‌లో పండుగ వాతావరణం
- సద్దుల బతుకమ్మకు పూర్తయిన ఏర్పాట్లు
- అమ్మవారి దర్శనానికి భక్తుల బారులు

## చెడుపై మంచి విజయం.. ధర్మానికి జయకేతనం!



7



# హైదరాబాద్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- అమరజ్యోతి ప్రాంగణంలో పండుగ సందడి..
- బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క సందడి
- మహిళలతో కలిసి పాటలు పాడుతూ సంబరాలు
- సచివాలయం సమీపంలో బతుకమ్మ సంబరాలు
- సంప్రదాయబద్ధంగా పూల పండుగ నిర్వహణ
- బతుకమ్మ పాటలతో మార్మోగిన అమరజ్యోతి ప్రాంగణం
- భారీగా తరలివచ్చిన మహిళలు.. పండుగ వాతావరణం
- తెలంగాణ సంస్కృతిని చాటిన బతుకమ్మ వేడుకలు
- పూలను పేర్చి బతుకమ్మను సిద్ధం చేసిన సీతక్క
- హైదరాబాద్‌లో బతుకమ్మ సందడి.. మహిళల కోలాహలం
- సమూహాలుగా పాటలు పాడుతూ పండుగ సంబరాలు
- సీతక్క ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు
- అమరజ్యోతి ప్రాంగణంలో సంప్రదాయ వేడుకలు
- పూల పండుగకు ప్రత్యేక ఆకర్షణగా సీతక్క
- మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడిన మంత్రి
- ఆత్మీయతకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు
- తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించిన పూల పండుగ
- ప్రకృతి ఆరాధనకు ప్రతీక.. బతుకమ్మ సంబరాలు
- హైదరాబాద్‌లో ఘనంగా వేడుకలు.. పాల్గొన్న మహిళలు

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర సచివాలయం సమీపంలోని అమరజ్యోతి ప్రాంగణం మిగతా 2లో..

## మద్యం అమ్మకాల ఏర్పాట్లపై ఎక్సైజ్

# మౌనం!

**కోటమైసమ్మ జాతర వేళ కల్తీ మద్యం కలకలం**

**ఉసిరికాయలపల్లిలో అక్రమ మద్యం విక్రయాలపై ఆరోపణలు**

**మద్యంలో స్పిరిట్ కలుపుతున్నారంటూ ప్రచారం**

**చీప్ లిక్కర్‌తో ప్రముఖ బ్రాండ్ల మద్యం కల్తీ చేస్తున్నారన్న విమర్శలు**

**రాత్రివేళల్లో సాగుతున్నాయంటూ అక్రమ కార్యకలాపాలపై చర్చ**

**లక్షల రూపాయల మద్యం నిల్వలపై అనుమానాలు**

**తనిఖీలు చేపట్టడంలో ఎక్సైజ్ శాఖ జాప్యంపై ప్రశ్నలు**

**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారంటూ ఆందోళన**

**వ్యాపారికి ప్రజాప్రతినిధుల అండ ఉందంటూ ప్రచారం**

**కల్తీ మద్యం ఆరోపణలపై సమగ్ర విచారణకు డిమాండ్**




**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో ఈ నెల 20 నుంచి ఐదు రోజులపాటు జరగనున్న శ్రీ కోటమైసమ్మ తల్లి జాతర నేపథ్యంలో కల్తీ మద్యం విక్రయాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్రలో చోద్యం చూస్తున్నారు. అమ్మకాల ఏర్పాట్లపై ఎక్సైజ్ శాఖ మౌనం వహించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లక్షల రూపాయల విలువైన మద్యాన్ని మిగతా 2లో..

# యూనివర్సిటీల్లో ఉద్యోగాల జాతర

- అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గ్రీన్‌సిగ్నల్
- పలు వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అనుమతి
- తెలంగాణ నిరుద్యోగులకు తీపికబురు
- తొలి విడతలో 429 పోస్టుల ప్రత్యక్ష నియామకాలు
- ఉస్మానియా వర్సిటీలో భారీగా ఉద్యోగాలు
- 252 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆమోదం
- అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు గ్రీన్‌సిగ్నల్
- నియామక ప్రకటనల జారీకి అధికారులకు ఆదేశాలు
- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ
- కాకతీయ, శాతవాహన వర్సిటీల్లో ఉద్యోగాలు
- చెరో 49 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తొలి విడతలో మొత్తం 429 పోస్టులను ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు నియామక ప్రకటనల జారీకి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

**ఉస్మానియా వర్సిటీలో అత్యధిక పోస్టులు**

ఈ నియామకాల్లో ఉస్మానియా యూనివర్సిటీలో అత్యధికంగా 252 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లోనూ ఖాళీల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో ఉన్నత విద్యారంగంలో అధ్యాపక ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు అవకాశం లభించనుంది.

**కాకతీయ, శాతవాహన వర్సిటీల్లోనూ ఖాళీలు**

కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల్లో చెరో 49 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. పాలమూరు యూనివర్సిటీలో 45 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీల్లో చెరో 16 పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణ యూనివర్సిటీలో రెండు పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

**నియామక ప్రకటనల జారీకి ఆదేశాలు**

తొలి విడతలో ప్రత్యక్ష నియామకాల ద్వారా పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన నియామక ప్రకటనలను జారీ మిగతా 2 లో..

## ఒక్క ఉద్యోగం లేదు, కోట్లాది రూపాయలు

# వసూలు

**జర్మనీ ఉద్యోగాల పేరిట టామ్‌కామ్ భారీ మోసానికి పాల్పడిందన్న హరీశ్ రావు**

**70 మంది యువకుల నుంచి ఒక్కొక్కరి దగ్గర రూ.4.5 లక్షల వరకు వసూలు**

**రెండేళ్లు గడిచినా ఒక్కరికీ ఉద్యోగం రాలేదని, ఇంటర్వ్యూ కూడా జరగలేదని ఆరోపణ**

**బాధితులకు నష్టపరిహారం ఇచ్చి, సీఐడీ విచారణ జరపాలని బీఆర్ఎస్ డిమాండ్**

**టామ్‌కామ్ ఫీజులు, ఇచ్చిన ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని విజ్ఞప్తి**




**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) నిరుద్యోగ యువతను దోచుకునే ఓ పెద్ద రాకెట్‌గా మారిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. జర్మనీలో ఉద్యోగాల పేరు చెప్పి 70 మందికి పైగా యువకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, వారిని నట్టేట ముంచారని సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

హరీశ్ రావు ఆరోపణల ప్రకారం, సుమారు 15 జిల్లాల నుంచి 7075 మంది నిరుద్యోగ యువకుల నుంచి టామ్‌కామ్ ఒక్కొక్కరి దగ్గర రూ.4.10 లక్షల చొప్పున వసూలు చేసింది. పరీక్షలు, ఇన్సూరెన్స్, వీసా ఖర్చులతో కలిపి ఇది ఒక్కో అభ్యర్థికి దాదాపు రూ.4.5 లక్షలకు చేరిందని ఆయన వివరించారు. పేద రైతు మిగతా 2 లో..

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మందగమనం..

**హైదరాబాద్‌లో మందగించిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు**

**గతేడాదితో పోలిస్తే సెప్టెంబర్‌లో 15 శాతం తగ్గుదల**

**పడిపోయిన బడ్జెట్, మధ్యశ్రేణి గృహాల అమ్మకాలు**

**కోటి రూపాయల పైబడిన ఇళ్లకే కొనసాగుతున్న ఆదరణ**

**మొత్తం లావాదేవీల విలువను నిలబెడుతున్న ప్రీమియం సెగ్మెంట్**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ జోరుకు సెప్టెంబర్ నెలలో కాస్త బ్రేకులు పడ్డాయి. గృహాలకు సంబంధించిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ల సంఖ్యలో గత ఏడాదితో పోలిస్తే గణనీయమైన తగ్గుదల నమోదైంది. అయితే, కోటి రూపాయలకు పైబడిన ప్రీమియం ఇళ్ల సెగ్మెంట్ మాత్రం స్థిరమైన డిమాండ్‌తో మిగతా 2 లో..



## క్యాన్సర్ మందుల ధరలకు కళ్లెం..

# 70 శాతం వరకు తగ్గింపు

**నవంబర్ 9 నుంచి కొత్త ధరలు అమలు**

**137 రకాల మందులపై ధరల నియంత్రణ**

**క్యాన్సర్ మందులు ఇక చౌకగా..**

**ఏటా రూ.2,500 కోట్ల వరకు ఆదా**

**క్యాన్సర్ చికిత్స ఖర్చులకు బ్రేక్**

**20 రకాల క్యాన్సర్ల మందులకు ప్రయోజనం**

**రోగులపై ఆర్థిక భారం తగ్గించేందుకు కీలక నిర్ణయం**

**మందుల ధరలపై కేంద్రం నియంత్రణ**

**క్యాన్సర్ మందుల గరిష్ఠ ధరలపై నియంత్రణ**

**చిల్లర ధరలో మార్జిన్ 30 శాతానికే పరిమితం**

**బ్రాండెడ్, జనరిక్ క్యాన్సర్ మందులకూ నియంత్రణ**

**దేశీయ, దిగుమతి మందులకూ వర్తింపు**

**నవంబర్ నుంచి కొత్త ధరలు**

**మందుల ధరలు తగ్గించేందుకు కేంద్రం చర్యలు**

**ధరల నియంత్రణను విస్తరించిన కేంద్రం**




**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

దేశంలో క్యాన్సర్ చికిత్స ఖర్చులను తగ్గించి, రోగులకు మరింత అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అత్యవసర క్యాన్సర్ మందుల జాబితాను విస్తరించి, మరో మిగతా 2 లో..



## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్
- యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తానని కార్తీక్ రెడ్డి హామీ

**శంషాబాద్,అక్టోబర్18(ప్రజా క్షేత్రం):**

శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్ఛార్జి,యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులు తాళ్ళపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

**ఆలయ అభివృద్ధికి సహకరిస్తా**

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,భవిష్యత్తులో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై కార్తీక్ రెడ్డి చర్చించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఆలయాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**పురాతన రహదారి పనులతో ఆలయ స్థలంపై ఆందోళన**

బుద్వేల్ నుంచి రాజేంద్రనగర్ వరకు ఉన్న పురాతన రహదారి పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఆలయ స్థలం అంశం తెరపైకి వచ్చింది. రహదారి పనులు ఆలయ ప్రాంగణం మీదుగా జరిగితే దేవాలయానికి సంబంధించిన స్థలం కోల్పోవాల్సి వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆలయానికి నష్టం కలగకుండా చూడటంతో పాటు,వర్సిటీ అధికారులతో మాట్లాడి దేవాలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

**ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తా**

కమిటీ సభ్యుల విజ్ఞప్తిపై స్పందించిన కార్తీక్ రెడ్డి. సంబంధిత వర్సిటీ అధికారులతో చర్చించి ఆలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆలయ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆయుధాలకు పూజలు..

- విధి నిర్వహణలో నిబద్ధతకు పిలుపు
- పోలీసు సిబ్బందికి
- ఎస్పీ సునీతారెడ్డి సూచన

**వనపర్తి,అక్టోబరు 18 (ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లా సాయుధ దళ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఆయుధ పూజను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డి హాజరై ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోలీసు వాహనాలకు, రాజపేట శివారులోని పోలీసు పెట్రోల్ పంపు వద్ద పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో ఆయుధ పూజకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందన్నారు. దైవాన్ని స్మరించుకోవడంతోపాటు విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలు, పరికరాల పట్ల కృతజ్ఞతాభావాన్ని చాటడమే ఈ పూజల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆయుధాలు రాజ్య రక్షణకు, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీకలని తెలిపారు.

దుర్గామాత ఆశీస్సులు ప్రజలతోపాటు పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి ముందస్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, అప్రమత్తత, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (సాయుధ దళాలు) వీరారెడ్డి, డీఎస్పీ గిరిబాబు, సీఐలు ఓడీ రమేష్, సుగంధ రత్నం, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్‌కుమార్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
- ఎనిమిదో రోజు ధైర్యలక్ష్మి అలంకరణ.. భక్తిశ్రద్ధలతో నారసింహ ఇష్టి..



**శంషాబాద్,అక్టోబర్18 (ప్రజాక్షేత్రం):**

స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా,ఆధ్యాత్మిక శోభతో ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఎనిమిదో రోజు ఆదివారం అమ్మవారు ధైర్యలక్ష్మీగా భక్తులకు అభయమిస్తూ దివ్యదర్శనం ప్రసాదించారు.అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ పవిత్రమైన రోజున ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి అత్యంత నిష్ఠతో,శాస్త్రోక్తంగా నారసింహ ఇష్టి కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు.వేద పండితులు,రుత్వికుల మంత్రోచ్ఛారణలు,వేదనాదాల మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.అమ్మవారి నామస్మరణతో ముచ్చింతల్ క్షేత్రమంతా మార్మోగింది. వైభవంగా బతుకమ్మ సంబరాలు..శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను కూడా వైభవంగా నిర్వహించారు.మహిళలు సంప్రదాయ దుస్తుల్లో రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటు చేసి,వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.వివిధ రకాల పుష్పాలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా బతుకమ్మను కొలుస్తూ ఉత్సవాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు.దీంతో స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణం భక్తి,సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా కళకళలాడింది.

# దివ్యాంగురాలికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- దివ్యాంగురాలికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- - దివ్యాంగురాలి వాహనం కొనుగోలుకు రూ.50 వేల ఆర్థిక సాయం
- గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చి మానవత్వాన్ని చాటుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- కష్టాల్లో ఉన్న కుటుంబానికి కొండంత భరోసా

**పెద్దేముల్,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

కష్టం ఎవరికైనా రావచ్చు..కానీ ఆ కష్టాన్ని గుర్తించి, బాధితుల కన్నీటిని తుడిచి,వారికి అండగా నిలిచే చేయూత ఎంతో విలువైనది. ముఖ్యంగా దివ్యాంగులు నిత్యజీవితంలో ఎదుర్కొనే ప్రయాణ ఇబ్బందులను గుర్తించి,వారి అవసరాలకు తోడ్పడటం మానవత్వానికి నిదర్శనం.ఈ నేపథ్యంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఓ దివ్యాంగురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామ పర్యటన సందర్భంగా చాకలి పుష్పలత కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, వారికి అవసరమైన సహాయం అందిస్తానని గతంలో హామీ ఇచ్చారు.

ఆ సమయంలో ఇచ్చిన మాటను మరచిపోకుండా, దివ్యాంగుల వాహనం కొనుగోలు కోసం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి కొంతమేర ఉపశమనం కలగడంతో పాటు,తమ సమస్యను గుర్తించి స్పందించిన ప్రజాప్రతినిధి రూపంలో భరోసా లభించింది. దివ్యాంగులకు ప్రతి ప్రయాణం ఒక సవాలుగా మారే పరిస్థితులు ఉంటాయి.ఇతరులపై ఆధారపడకుండా అవసరమైన పనులు చేసుకోవాలన్నా, వివిధ ప్రాంతాలకు వెళ్లాలన్నా అనుకూలమైన వాహనం ఎంతో అవసరం. అలాంటి పరిస్థితుల్లో వాహనం కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించడం ఆ కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది. ఈ సహాయం కేవలం నగదు రూపంలో అందించిన తోడ్పాటు మాత్రమే కాకుండా, వారి కష్టాలను అర్థం చేసుకుని స్పందించిన మానవీయ చర్యగా నిలుస్తోంది.ప్రజాప్రతినిధులు పర్యటనల సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకుని హామీలు ఇవ్వడం సాధారణమే. అయితే ఇచ్చిన హామీని గుర్తుంచుకుని, దానిని కార్యరూపంలో పెట్టడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. బండమీదిపల్లి పర్యటన సందర్భంగా చాకలి పుష్పలత కుటుంబానికి ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే బీఎంఆర్ ఆర్థిక సహాయం అందించడం ఈ కోవలోకే వస్తుంది. కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలనే సందేశాన్ని ఆయన చాటారు.అధికారం, పదవులు తాత్కాలికమైనా..కష్టాల్లో ఉన్నవారికి అందించిన సహాయం, వారి జీవితాల్లో కల్పించిన భరోసా చిరకాలం గుర్తుండిపోతాయి. ముఖ్యంగా దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారి ప్రయాణ సౌకర్యానికి తోడ్పడటం సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలుస్తుంది. చాకలి పుష్పలత కుటుంబానికి అందించిన రూ.50 వేల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి ఆసరాగా నిలవడమే కాకుండా, ప్రజల సమస్యల పట్ల స్పందించే నాయకత్వానికి ఉదాహరణగా నిలిచింది.కష్టంలో ఉన్నవారికి తోడుగా నిలవడం, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, అవసరమైన సమయంలో అండగా ఉండటం.. ఇవే ప్రజాసేవలో మానవీయ విలువలను ప్రతిబింబించే అంశాలు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందించిన ఈ సహాయం బాధిత కుటుంబానికి కొత్త ఆశను, మరింత ధైర్యాన్ని అందించనుంది.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్, తట్టేపల్లి సొసైటీ ఛైర్మెన్ పి.మహిపాల్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ బండమీదిపల్లి జగన్,పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తట్టేపల్లి కే.నర్సింహులు,తట్టేపల్లి సర్పంచ్ నారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి,బండమీది పల్లి నర్సింహులు,ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ షోకాజ్ నోటీసు ప్రచారంపై నిగ్గు తేల్చాలి!

- వివాదాస్పద పత్రంపై సమగ్ర విచారణ జరపాలని బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
- పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. ప్రచారం వెనుక ఉన్నవారిని గుర్తించాలని విజ్ఞప్తి

**పెద్దేముల్,(ప్రజాక్షేత్రం):**

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పేరుతో సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పార్టీ లెటర్‌హెడ్, లోగోతో కూడిన ఈ పత్రం అసలైనదా? లేక నకిలీదా? అనే అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పెద్దేముల్ మండల బీఆర్ఎస్ నాయకులు పోలీసులను కోరారు.ఈ మేరకు ఆదివారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తాండూరు గుస గుస అనే సోషల్ మీడియా ఛానల్‌లో బీఆర్ఎస్ పార్టీ లెటర్‌హెడ్, లోగోతో కూడిన షోకాజ్ నోటీసు ప్రచారంలోకి వచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పేరుతో ప్రచారమవుతున్న ఈ పత్రం పార్టీ అధికారికంగా జారీ చేసిందా? లేదా ఇతరులెవరైనా రూపొందించి సోషల్ మీడియాలో వ్యాప్తి చేశారా? అనే విషయాలను నిర్ధారించాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు.

సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న పత్రం నిజానిజాలను నిర్ధారించి,దాని మూలాలను గుర్తించాలని బీఆర్ఎస్ నాయకులు పోలీసులను కోరారు.పార్టీ అధికారికంగా షోకాజ్ నోటీసు జారీ చేసిందా లేదా అనే అంశాన్ని సంబంధిత వర్గాల ద్వారా ధ్రువీకరించాలని విజ్ఞప్తి చేశారు.ఒకవేళ పత్రం నకిలీదని తేలితే, దానిని రూపొందించి ప్రచారం చేసిన వ్యక్తుల వివరాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ డివై.నర్సింహులు, ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు డివై.ప్రసాద్ బాబు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోపాజీ రమేశ్,అడికిచర్ల జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తలారి వీరప్ప,మాజీ వైస్ ఎంపీపీ రుద్రారం గోపాల్ రెడ్డి,మన్సాన్‌పల్లి రవి నాయక్,తట్టేపల్లి సొసైటీ మాజీ ఛైర్మెన్ చిట్లపల్లి అంజయ్య,జయరాం,బాయిమీది తండా సర్పంచ్ జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్ చారి, మాజీ వార్డు సభ్యుడు ఎం.యాదయ్య,బోయిని నర్సింహులు,డీలర్ విజయ్,ఇతర బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## యువతలో క్రీడా స్ఫూర్తికి 'వివేకానంద టోర్నీ'

- సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా క్రికెట్ పోటీలు ప్రారంభం

**వనపర్తి,అక్టోబరు 18 (ప్రజాక్షేత్రం):**

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో హిందూ వాహిని ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల సహకారంతో 'వివేకానంద క్రికెట్ టోర్నమెంట్ సీజన్-1'ను నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం, సేవా సంకల్పానికి గుర్తుగా చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం, ఛత్రపతి శివాజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, రాష్ట్ర నాయకుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామన్నగారి వెంకటేశ్వర్‌రెడ్డి, కేతురి బుద్దన్న తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రోత్సహించారు.

క్రమశిక్షణతోనే విజయాలు

క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని నాయకులు పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువతను చైతన్యవంతం చేయడంతోపాటు వారిలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు.

కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేశ్, సామాజిక సేవా కార్యకర్త గంధం నాగరాజు, హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు బోలమోని మణి, హిందూ వాహిని ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువ క్రీడాకారులు పాల్గొన్నారు.






## ఒకే వేదిక తొమ్మిదిజంటలకు సామూహిక షష్టిపూర్తి.

- గుంజేడు ముసలమ్మ సన్నిధిలో అపూర్వ వేడుక
- ఐక్యత చాటిన పూల్‌సింగ్–నేజీ కుటుంబ సభ్యులు

**కొత్తగూడ,అక్టోబర్ 18( ప్రజాక్షేత్రం ):**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో అరుదైన, ఆదర్శవంతమైన వేడుక జరిగింది. ప్రసిద్ధ గుంజేడు ముసలమ్మ దేవాలయ ప్రాంగణం ఒక అపురూప సంగమానికి వేదికైంది. పూల్‌సింగ్-నేజీ దంపతుల కుటుంబ సభ్యులు ఒకే వేదికపై తొమ్మిది జంటలకు సామూహిక షష్టిపూర్తి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలతో కూడిన ఈ ఉమ్మడి కుటుంబం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి తమ ఐకమత్యాన్ని చాటింది.

బంధుమిత్రుల మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ తొమ్మిది జంటలు ఒకరికొకరు కల్యాణ ఉంగరాలు, పూలమాలలు మార్చుకున్నారు. సమన్వయకర్తలు ఎం. రతన్, వి. రమేష్, ఎం. సుధీర్ ఆధ్వర్యంలో వేడుకలు కన్నులపండువగా సాగాయి.ఉమ్మడి కుటుంబాల ఔన్నత్యాన్ని చాటిన ఈ వినూత్న వేడుక స్థానికంగా అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.షష్ఠి పూర్తి జరిగిన వారు ఎం. చంద్రి-దేస్లా, ఎం. వల్లీ-రాంజీ, ఎం. రాంధన్-బూలక్ష్మి, ఎం. దాస్రు-ఉమ, వి. జమ్ము-భిక్యా, జె. జిజ్జ-బాగు, జె. బుజ్జి-భికోజి, అలాగే వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుకు ప్రోత్సాహం..

- కుటుంబానికి పరామర్శ
- బంతిపూల సాగును అభినందించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి
- గోనూరు కృష్ణవేణమ్మకు నివాళులు..
- పండుగలకు స్థానికంగానే పూల సాగు చేపట్టాలని సూచన

**వనపర్తి,అక్టోబరు 18 (ప్రజాక్షేత్రం):**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం వనపర్తి పట్టణంలో పర్యటించారు. మర్రికుంటలో రైతు శాంతన్న సాగు చేసిన బంతిపూల తోటను సందర్శించి పంట ఏపుగా పెరగడంపై అభినందించారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త గోనూరు రమేష్ మాతృమూర్తి కృష్ణవేణమ్మ పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

స్థానికంగా పూల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి మర్రికుంటలో రైతు శాంతన్న సాగు చేసిన బంతిపూల తోటను నిరంజన్‌రెడ్డి పరిశీలించారు. పూల సాగు విధానాన్ని తెలుసుకుని, మొక్కలు ఏపుగా పెరిగి పూల దిగుబడి ఆశాజనకంగా ఉండటంపై రైతును అభినందించారు. దసరా, దీపావళి వంటి పండుగల సమయంలో బంతిపూలకు మంచి ఆదరణ ఉంటుందని పేర్కొన్నారు. రైతులు సీజన్‌కు అనుగుణంగా పంటలు సాగుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పండుగల సమయంలో ఇతర ప్రాంతాల నుంచి పూలను దిగుమతి చేసుకోవడం కంటే స్థానికంగానే సాగు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తాను కూడా దసరా, దీపావళి పండుగల కోసం బంతిపూలను రైతు నుంచి ఆర్డర్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**కృష్ణవేణమ్మకు నివాళులు**

ప్రముఖ వ్యాపారవేత్త గోనూరు రమేష్ మాతృమూర్తి గోనూరు కృష్ణవేణమ్మ మరణవార్త తెలుసుకున్న నిరంజన్‌రెడ్డి ఆమె స్వగృహానికి వెళ్లారు. పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస రమేష్‌గౌడ్, నందిమల్ల అశోక్,ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మాధవరెడ్డి, సునీల్ వాల్మీకి, మంద రాము,చిట్యాల రాము, ఎండీ అలీం,సయ్యద్ జమీల్, ముద్ద సిర్,చీర్ల శ్రీనివాసులు, బెదారి కుమార్, శంకర్ నాయక్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





19.10.2026
సోమవారం | హైదరాబాద్
ప్రజాక్షేత్రం
ప్రతి క్షణం.. ప్రజల పక్షం

# భవాని స్వాముల పాదయాత్ర

**అడ్డాకుల,అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**

అడ్డాకుల గ్రామానికి చెందిన భవాని మాత మాల ధారణ భక్తులు రేవంత్ గౌడ్ స్వామి ఆధ్వర్యంలో కొత్తకోటలోని భవాని మాత ఆలయానికి ఆదివారం పాదయాత్ర చేపట్టారు. జై భవాని, జై జై భవాని మాత అంటూ శ్లోకాలు చేస్తూ జాతీయ రహదారిపై మండుటెండలో పాదయాత్ర చేశారు. భవాని మాత ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించి పూజారులు అందించిన తీర్థప్రసాదాలు తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో రేవంత్ గౌడ్, చంద్రయ్య యాదవ్,శంకర్ సాగర్, పవన్ కళ్యాణ్,గోవర్ధన్, దుర్గా,సింధు,నిరిత,లావణ్య, భావన,స్పందన,ఉమావతి, హేమలత,భవ్య శ్రీ, కృష్ణవేణి, అమ్ములు, లక్కీ,బబ్లు,ఉజ్వల్, పవన్ గౌడ్,జస్వంత్, జవాన్, చరణ్,విజయ్ పాల్గొన్నారు.




# 45 ఏళ్ల వయసులోనూ పరుగులో సత్తా చాటా

- **50 నిమిషాల్లో 10 కిలోమీటర్లు పూర్తి చేసిన సురంగల్ సత్యం కర్రోళ్ల**

**మొయినాబాద్,అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**




వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే. మనలో పట్టుదల, క్రమశిక్షణ, సాధించాలనే తపన ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని సురంగల్ గ్రామానికి చెందిన సత్యం కర్రోళ్ల అన్నారు. 45 ఏళ్ల వయసులో కేవలం 50 నిమిషాల్లో 10 కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి తన సత్తా చాటినట్లు తెలిపారు. హనుమకొండ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, నాయిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 17న నిర్వహించిన వరంగల్ హాఫ్ మారథాన్‌లో పాల్గొని ఈ ఘనత సాధించినట్లు సత్యం పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని సురంగల్ తన స్వగ్రామమని తెలిపారు.

ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ వ్యాయామం చేయడం, నడవడం, పరుగెత్తడం అలవాటు చేసుకోవాలి. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. యువతతో పాటు పెద్దలు కూడా శారీరక దృఢత్వంపై దృష్టి సారించాలి. నిరంతర సాధనతోనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి. ఇలాంటి మారథాన్‌లు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచుతాయి" అని సత్యం కర్రోళ్ల అభిప్రాయపడ్డారు.45 ఏళ్ల వయసులో 50 నిమిషాల్లో 10 కిలోమీటర్ల పరుగును పూర్తి చేయడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని సత్యం తెలిపారు.

# అమ్మవారి పల్లకి సేవలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

- **హయత్‌నగర్‌లో భక్తిశ్రద్ధలతో మహమ్మాయి రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు**

**రంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హయత్‌నగర్ పాత గ్రామంలోని శ్రీ చక్ర సహిత మహమ్మాయి రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పల్లకి సేవ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో కొనసాగిన పల్లకి సేవలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులతో కలిసి కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అమ్మవారి పల్లకి సేవతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దైవభక్తికి, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయనకు భక్తులు, స్థానికులు అభినందనలు తెలిపారు.



# మామిడిపల్లిలో వీరస్వామి పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం

- **ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బైతి శ్రీధర్**

**శంషాబాద్,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మామిడిపల్లిలో ఏర్పాటు చేసిన వీరస్వామి పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి బైతి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు,వ్యాపార ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి అభివృద్ధికి రాజావారి సహకారం

- **పట్టణ ప్రగతిపై రాజా కృష్ణదేవరావుతో ఎమ్మెల్యే మేఘారెడ్డి చర్చలు**
- **జగత్‌పల్లిలో రైస్ మిల్లు ప్రారంభం.. కృష్ణవేణమ్మకు నివాళులు**
- **కేశవులు కుటుంబానికి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు**

**వనపర్తి,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

వనపర్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు ప్రజల సుఖదుఃఖాల్లోనూ పాలుపంచుకుంటూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వనపర్తి సంస్థాన వారసుడు రాజా కృష్ణదేవరావును దసరా పండగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధిపై చర్చించారు. పెద్దమందడి మండలం జగత్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ప్రారంభించారు. వనపర్తి పట్టణ వ్యాపారి గోనూరు రమేష్ మాతృమూర్తి కృష్ణవేణమ్మ మృతికి సంతాపం తెలిపి నివాళులర్పించారు. అలాగే వనపర్తి మండలం అప్పాయిపల్లి గ్రామ పరిధిలోని గుంత తండాకు చెందిన కేశవులు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

**పట్టణ అభివృద్ధికి రాజావారి భరోసా**

వనపర్తి పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు చేపట్టాల్సిన పలు అంశాలపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాజా కృష్ణదేవరావుతో చర్చించారు. పట్టణ ప్రగతికి తన వంతు సహకారం అందించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రాజా కృష్ణదేవరావు వనపర్తి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ప్రశంసించారు.

**పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి**

పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో విజయాలు సాధించాలంటే కష్టపడి పనిచేయడంతోపాటు ఓర్పు, నిబద్ధత ఎంతో అవసరమని పేర్కొన్నారు. చేసే పనిని దైవంగా భావించి నిరంతరం కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చన్నారు.

స్థానికంగా పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతనంగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన లక్ష్మారెడ్డి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

**కృష్ణవేణమ్మ మృతికి ఎమ్మెల్యే సంతాపం**

వనపర్తి పట్టణ వ్యాపారి గోనూరు రమేష్ మాతృమూర్తి గోనూరు కృష్ణవేణమ్మ మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆమె నివాసానికి వెళ్లారు. కృష్ణవేణమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోనూరు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**కేశవులు కుటుంబానికి శుభాకాంక్షలు**

వనపర్తి మండలం అప్పాయిపల్లి గ్రామ పరిధిలోని గుంత తండాకు చెందిన కేశవులు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేశవులు దంపతులతోపాటు కుటుంబ సభ్యులను అభినందించారు. నూతన గృహంలో వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ప్రతి వ్యక్తి జీవితంలో సొంతింటి నిర్మాణం ఒక కల అని, ఆ కల నెరవేరి కొత్త ఇంట్లోకి అడుగుపెట్టడం ఎంతో సంతృప్తినిచ్చే విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కేశవులు దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

**కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమాల్లో వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరె రాములు, ఎస్ఎల్ఎన్ రమేష్, మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ గొల్ల వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బ్రహ్మచారి, పెబ్బేరు మండల అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి, శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు విష్ణు, విజయవర్ధన్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# యువత గుండెల్లో అన్వర్ జ్ఞాపకాలు పదిలం!

- **దివంగత యువ నాయకుడి పేరిట పీపీఎల్ సీజన్–07 క్రికెట్ టోర్నమెంట్**
- **రెండు రోజుల పాటు ఘనంగా క్రీడా పోటీలు.. విజేతలకు బహుమతుల ప్రదానం**
- **యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలి**
- **పెద్దేముల్ సర్పంచ్**
- **డివై.నర్సింహులు,ఉపసర్పంచ్ డివై. ప్రసాద్,తదితరులు**

**పెద్దేముల్,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

యువతను, విద్యార్థులను ప్రోత్సహిస్తూ.. సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువై.. అందరితో సోదరభావంతో మెలిగిన దివంగత యువ నాయకుడు మహమ్మద్ అన్వర్ జ్ఞాపకాలు పెద్దేముల్ మండల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డీవై నర్సింహులు, ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు డీవై ప్రసాద్ బాబు అన్నారు. ఆయన ఆశయాలను గుర్తుచేసుకుంటూ యువత ఐక్యతకు, క్రీడా స్ఫూర్తికి ప్రతీకగా నిర్వహించిన పీపీఎల్ సీజన్-07 మహమ్మద్ అన్వర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. పెద్దేముల్ మండల కేంద్రంలో రెండు రోజుల పాటు ఉత్సాహభరితంగా సాగిన ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వారు విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత మహమ్మద్ అన్వర్ అందరితో స్నేహపూర్వకంగా, ఆప్యాయంగా మెలుగుతూ సోదరభావాన్ని చాటుకునేవారని గుర్తుచేశారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ, యువతను ప్రోత్సహిస్తూ గ్రామంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. 2014లో మహేందర్ అన్న యువసేన అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన అన్వర్, అనంతరం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో యువ నాయకుడిగా తనదైన ముద్ర వేశారని తెలిపారు.సమాజంలో అందరూ సమానంగా ఉండాలని, అందరూ బాగుండాలనే భావనతో ఆయన అందరితో కలిసిమెలిసి ఉండేవారని కొనియాడారు. అలాంటి యువ నాయకుడిని కోల్పోవడం పెద్దేముల్ గ్రామానికి, మండల యువతకు, ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.దివంగత అన్వర్ పేరుతో ఆయన కుటుంబ సభ్యులు, పెద్దేముల్ గ్రామ యువత కలిసి పీపీఎల్ సీజన్-07 మహమ్మద్ అన్వర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు, క్రీడా ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయని అన్నారు.అన్వర్ జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఆయన పేరుతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ మంచి సంప్రదాయమని అభిప్రాయపడ్డారు. ఆయన కుటుంబ సభ్యుల సహకారం ఉంటే రాబోయే వేసవి సెలవుల్లో మరోసారి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ డీవై నర్సింహులు, డీవై ప్రసాద్ బాబు సూచించారు. ఇంటర్నెట్, సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంలో విచక్షణ పాటిస్తూ చదువుపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

క్రీడాకారులు కులమతాలకు అతీతంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని, పరస్పర గౌరవంతో స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు ఆడుతూ క్రీడా స్ఫూర్తిని కాపాడాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని తెలిపారు.రెండు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన టోర్నమెంట్‌లో రాయల్ టీమ్ విజేతగా నిలవగా, భీమేష్ బ్లాస్టర్స్ టీమ్ రన్నరప్‌గా నిలిచింది. వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కూడా నిర్వాహకులు ప్రత్యేక ట్రోఫీలను అందజేశారు.అందులో విన్నర్ గా రాయల్ టీమ్,రన్నర్ గా భీమేష్ బ్లాస్టర్స్ టీమ్,బెస్ట్ బ్యాట్స్‌మన్ గా రాజు (పెద్దేముల్ తండా),బెస్ట్ బౌలర్ గా సాయి రతన్ (పెద్దేముల్),బెస్ట్ బౌలింగ్ యాక్షన్ ప్లేయర్ గా ఈశ్వర్ (పెద్దేముల్),మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ గా రాజు (పెద్దేముల్ తండా) లు నిలువగా విజేతలు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అతిథులు ట్రోఫీలు అందజేసి అభినందించారు.అనంతరం అతిథులను టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దివంగత మహమ్మద్ అన్వర్ కుటుంబ సభ్యులు బాబర్, సర్వర్, సద్దాం, పెద్దేముల్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు మంబాపురం ఆంజనేయులు, ప్రముఖ న్యాయవాది వెంకటేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ గుడిసె శ్రీనివాస్, భూపేందర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, క్రికెట్ క్రీడాకారులు, గ్రామ యువత, పెద్దేముల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంటలోపే తప్పిపోయిన బాలుడిని గుర్తించిన వనస్థలిపురం పోలీసులు

- **బాలుడిని సురక్షితంగా తల్లికి అప్పగింత.. పోలీసు సిబ్బందిని అభినందించిన ఇన్‌స్పెక్టర్ రవిబాబు**

**రంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

తప్పిపోయిన నాలుగేళ్ల బాలుడిని వనస్థలిపురం పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి గంటలోపే గుర్తించి, సురక్షితంగా తల్లికి అప్పగించారు. పోలీసుల వేగవంతమైన స్పందనతో బాలుడు క్షేమంగా తల్లి ఒడికి చేరడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవిబాబు తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురంలోని గణేష్ టెంపుల్ వద్ద నాలుగేళ్ల బాలుడు జయంష్ రెడ్డి తప్పిపోయినట్లు అతడి తల్లి లావణ్య వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంకటేష్, సుధాకర్, మహిళా సిబ్బంది ప్రేమలత బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి గంటలోపే బాలుడిని గుర్తించి, సురక్షితంగా తల్లికి అప్పగించారు.ఈ విషయాన్ని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవిబాబు మీడియాకు వెల్లడించారు. తప్పిపోయిన బాలుడిని తక్కువ సమయంలో గుర్తించి సురక్షితంగా తల్లికి అప్పగించిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.తమ కుమారుడు తప్పిపోయిన ఆందోళనలో ఉన్న సమయంలో పోలీసులు వెంటనే స్పందించి, గంట వ్యవధిలోనే బాలుడిని వెతికి సురక్షితంగా అప్పగించడంతో బాలుడి తల్లిదండ్రులు వనస్థలిపురం పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల తక్షణ స్పందనపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# దుర్గామాత నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ బి.ఆర్.ఎస్ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**

భువనగిరి 8 వార్డులో దుర్గామాత శరన్నవ రాత్రుల వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎట్టబోయిన సబితా గోపాల్ ఆహ్వానం మేరకు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన అంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామంలో 200 దీపాల ఏర్పాటు చీకటి లేని గ్రామమే లక్ష్యం

- **కనకమామిడి గ్రామ సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి**

**మొయినాబాద్,అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మండలంలోని కనక మామిడి గ్రామంలో ప్రతి వీధి వెలుగుతో నిండాలని ప్రతి ఇంటికి భద్రత కలగాలి చీకటి లేని గ్రామంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన కర్తవ్యం అని కనకమామిడి గ్రామ సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా సర్పంచ్ చొరవ తో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో 200 వీధి దీపాలు ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధి లో భాగంగా ప్రజలకు మెరుగైన మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తాం అని గ్రామ సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించిన అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్స్పెక్టర్ రాజు

- **మాదకద్రవ్యాల విక్రయాలు,వినియోగంపై సమాచారం అందించాలని పిలుపు**

**రంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టేందుకు యువత ముందుకు రావాలని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజు పిలుపునిచ్చారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల ముస్లిం మైనారిటీ కమిటీ సమన్వయంతో పోలీసులు నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాసు గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్, ముస్లిం సోదరులు కార్యక్రమానికి విచ్చేయగా యువతకు, సమావేశానికి హాజరైన ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు.ఈ సందర్భంగా వివిధ రకాల మాదకద్రవ్యాలు,వాటి వినియోగం వల్ల కలిగే శారీరక,మానసిక దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు బానిసవుతున్న వారిలో కనిపించే లక్షణాలు, ప్రవర్తనలో మార్పులు, ఇతర హెచ్చరిక సంకేతాలను గుర్తించడం ద్వారా సకాలంలో అప్రమత్తం కావచ్చని సూచించారు.

**కౌన్సెలింగ్, చికిత్సతో వ్యసనానికి దూరం**

మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని నిందించడం కంటే వారికి తగిన కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాస సేవలు అందించడం ముఖ్యమని పోలీసులు వివరించారు. వ్యసనానికి గురైన వారు సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చేలా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

**డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులతో కలిసి పనిచేయాలి**

మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టడంలో యువత, ప్రజల భాగస్వామ్యం కీలకమని పోలీసులు పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగిస్తున్న వారు, విక్రయిస్తున్న వారు, సరఫరా చేస్తున్న వారి గురించి తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఆధారంగా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం పోలీసుల ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాన్ని సాధించగలమని పేర్కొన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఇతరులకు అవగాహన కల్పించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.




## నాణ్యమైన పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు అందించి మంచి పేరు తీసుకురావాలి

- **మామిడిపల్లి లో మహాకాల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం**

**మహేశ్వరం అక్టోబర్. 18 (ప్రజాక్షేత్రం)**



మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి జల్ పల్లి 65వ డివిజన్ మా మిడిపల్లి గ్రామం వివేకానంద విగ్రహం సమీపంలో శంషాబాద్ రహదారిలో ప్రముఖ వ్యాపారవేత్తలు పుంజాల రంజిత్ రావు, శ్రీమంతుల వీరస్వామి గౌడ్, శ్రీమంతుల శ్రీకాంత్ గౌడ్, శ్రీమంతుల మనిషి గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా మహాకాల్ ఫిల్లింగ్ స్టేషన్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త లు ఎడ్ల కృష్ణారెడ్డి, స్వామి గౌడ్, ఎమ్మెల్యే పద్మారావు కుమారుడు కిరణ్ గౌడ్, నిమ్మల నరేందర్ గౌడ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు అందించి మంచి పేరు తీసుకురావాలన్నారు. మామిడిపల్లి, జల్ పల్లి గ్రామ వాసులకు అతి చెరువులో ఉన్నందున ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కళ్లెం నరేష్,మాజీ చైర్మన్ గోపాల్ యాదవ్,నాయకులు యాతం పవన్ కుమార్ యాదవ్,సానం శ్రీనివాస్ గౌడ్, సుక్క శివకుమార్,ఈరంకి వేణు గౌడ్,పేరమోని నరేష్. యాదవ్,లాల్ సతీష్ గౌడ్, ఆదిళ్ళ జంగయ్య, ఈరంకి విశ్వనాథ్ గౌడ్,షేక్ జహంగీర్, ఎండి నయీమ్,గుర్జని గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# భక్తిశ్రద్ధలతో శత చండీ యాగం పూర్ణాహుతి

- **వేద పండితుల మంత్రోచ్ఛరణలతో పులకరించిన కోటగిరి**
- **పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు పటేల్ ప్రసాద్**
- **కోటగిరిలో ఘనంగా కొనసాగుతున్న దుర్గామాత రజతోత్సవ వేడుకలు**

**కోటగిరి,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

కోటగిరి మండల కేంద్రంలోని విఠలేశ్వర మందిరంలో శ్రీ సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత రజతోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. రజతోత్సవ వేడుకల్లో భాగంగా గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శత చండీ యాగం ఆదివారంతో ముగిసింది. మూడు రోజులపాటు వేద పండితుల మంత్రోచ్చారణలతో కోటగిరి గ్రామం పులకరించిపోయింది. వేద పండితుల ఆధ్వర్యంలో ఆదివారం శత చండీ యాగం పూర్ణాహుతి కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. మూడవ రోజు అయిన ఆదివారం రోజు కోటగిరి సొసైటీ చైర్మన్ కూచి సిద్దు దంపతులు, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ దంపతులు, సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గాండ్ల శ్రీను దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్తలు నిశాంత్ సేట్ దంపతులు, అశ్విన్ సేట్ దంపతులు సహా మరికొందరు దంపతులతో యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శత చండీయాగం పూర్ణాహుతి లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు పటేల్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శత చండీ యాగం లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రి నిర్వహించిన దుర్గామాత పుట్టినరోజు వేడుకల్లో బాన్సువాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు మోరిల్ శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో తొమ్మిది రోజులపాటు సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నిత్యం వందల సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. 300 కు పైగా భవాని మాల ధారణ స్వాములు, కండువా ధారణ స్వాములు అమ్మవారికి సేవలు చేశారు. ఈ సందర్భంగా సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను శాలువా మెమొంటోలతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి కార్యక్రమానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదానంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్ల మధుకర్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోచారం





సురేందర్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు పటేల్ ప్రసాద్, మనసువాడ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మోరిల్ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బీర్కూర్ గంగాధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, విట్టల్ సేట్, ప్రముఖ వేద పండితులు రాజు మహారాజ్,సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, చిన్నారులు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో శానిటేషన్ సూపర్ వైజర్ బుడుమల కుమార్ గారికి సన్మానం

**మహేశ్వరం,అక్టోబర్.18 (ప్రజాక్షేత్రం)**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి. జల్ పల్లి సర్కిల్.17 పరిధిలోని శ్రీరామ కాలనీ శానిటేషన్ సూపర్వైజర్ బి. కుమార్ను యంగ్ ఇండియా యూత్ అసోసియేషన్ ఆదివారం ఘనంగా సన్మానించింది. నవరాత్రుల సందర్భంగా కాలనీ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ అసోసియేషన్ కార్యవర్గం మెమెంటో అందజేసి అభినందించారు. శ్రీరామ కాలనీ, ప్రాంతంలో యంగ్ ఇండియా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీ పెరిగినప్పటికీ, చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, రోడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు బి. కుమార్ను అభినందించారు. అసోసియేషన్ సభ్యులు, కాలనీ నాయకులు, స్థానిక నివాసితులు పాల్గొన్నారు. బి. కుమార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పనిచేసి, కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషించారని కార్యవర్గం పేర్కొన్నారు. జల్ పల్లి సర్కిల్లో పారిశుధ్య సమస్యలు తరచుగా ప్రజల ఆందోళనకు కారణమవుతున్నాయి. ఇటీవల స్థానిక నాయకులు కూడా కాలనీ రోడ్లలో దుర్వాసన, చెత్త నిర్వహణ లోపాలపై సర్కిల్ డిప్యూటీ కమిషనర్కు వినతి పత్రం అందించారు; ఈ నేపథ్యంలో శ్రీరామ కాలనీలో కుమార్ చేసిన సేవకు ప్రాముఖ్యత ఉందిజల్ పల్లి ప్రాంతం హైదరాబాద్ జోన్ పరిధిలో ఉంది; స్థానిక పాలక సంస్థ పారిశుధ్య విభాగం ద్వారా శుభ్రతా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అభినందనలుఈ సందర్భంగా మాట్లాడిన అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజల ఆరోగ్యానికి, పరిసరాల పరిశుభ్రతకు శానిటేషన్ సిబ్బంది సేవ ఎంతో అవసరమని అన్నారు. బి. కుమార్ వంటి ఉద్యోగులు తమ విధిని నిబద్ధతతో నిర్వహించడం వల్ల కాలనీలో పరిశుభ్రత నిలకడగా ఉంటుందని పేర్కొన్నారు. నవరాత్రులు ఈ ఏడాది అక్టోబర్ 11 నుంచి 19 వరకు జరుగుతున్నాయి ఈ ఉత్సవాల సమయంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి అవసరమవుతుంది. ఈ సందర్భంగా బి. కుమార్ చేసిన సేవకు అందించిన మెమెంటో ఆయన సేవా నిబద్ధతకు గుర్తుగా నిలిచిందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



## ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు అక్రమంగా రేషన్ కార్డులు కలిగి ఉండటం తప్పు

- **వాటి ద్వారా పొందుతున్న లబ్ధిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలి.**

**యాలాల,అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**

యాలాల మండల వ్యాపితంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఉన్నా ఎఫ్ ఎస్ సి, రేషన్ కార్డులను తక్షణమే రద్దు చేయాలి, ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారంగా రికవరీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్. ఆదివారం కేవీపీస్ ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.. యాలాల మండల వ్యాపితంగా కొంత మందికి ఉద్యోగం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్నప్పటికీ,ప్రభుత్వం నుంచి వేతనాలు పొందుతున్న కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు ఇతర ఉద్యోగులు ఇంకా ఆహార భద్రతా ఎఫ్ ఎస్ సి రేషన్ కార్డులను కలిగి ఉండటం తీవ్ర విచారకరం. పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు మరియు బియ్యాన్ని అర్హత లేని ప్రభుత్వ ఉద్యోగులు పొందడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.చట్టప్రకారం ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వెంటనే తమ కుటుంబాలకు ఉన్న ఉచిత రేషన్ కార్డులను ప్రభుత్వానికి సరెండర్ చేయాల్సిన బాధ్యత సదరు ఉద్యోగులపై ఉంది.

రెవిన్యూ మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,



అక్రమంగా రేషన్ కార్డులు ఉపయోగిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల జాబితాను రూపొందించాలి. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, అక్రమంగా లబ్ధి పొందిన వారిపై నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఇప్పటివరకు పొందిన బియ్యం మరియు ఇతర లబ్ధికి సంబంధించిన సొమ్మును వారి వేతనాల నుండి రికవరీ చేయాలి. సత్వరమే రెవిన్యూ అధికారులు స్పందించి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోని పక్షంలో ఆధారాలతో సహా గౌరవ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, అలాగే పేద ప్రజల్ని ఐక్యం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నాం.

## శ్రీశైలంలో వైభవంగా దసరా మహోత్సవాలు

**శ్రీశైలం,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**

శ్రీశైల మహా క్షేత్రంలో దసరా మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజైన ఈ రోజు ఉదయం అమ్మవారికి ప్రాత:కాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీ పారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీహోమం జరిపించబడుతాయి.ఈ రోజు రాత్రి 9.00గంటల నుండి అమ్మవారి ఆస్థానసేవ, సువాసినీపూజలు, రాత్రి గం. 10.00లకు కాళరాత్రిపూజలు జరుగనున్నాయి.

**కుమారీ పూజ**

దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారి పూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం

**మహాగౌరి అలంకారం**

ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా ఈ రోజు శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గ స్వరూపాలలో ఎనిమిదవ రూపం ఈ మహాగౌరి. దసరా మహోత్సవాలలో ఎనిమిదవ రోజున ఈ స్వరూపాన్ని పూజిస్తారు.

నవదుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా చెప్పబడుతోంది. ఈ




దేవి తెల్లని వస్త్రాలను ధరించి, చతుర్భుజాలను కలిగి ఉంటుంది. కుడివైపు పైభుజంలో త్రిశూలాన్ని, క్రింది భుజంలో అభయ హస్తాన్ని, ఎడమవైపు పై భుజంలో వరముద్రను, క్రింది భుజంలో డమరుకాన్ని కలిగి ఉంటుంది. మహాగౌరి తన పార్వతిరూపంలో పరమశివుని భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేయసాగింది. ఈ తపస్సు కారణంగా ఈమె శరీరమంతా నల్లబడింది. ఆ తపస్సుకు ప్రసన్నుడైన పరమశివుడు ఈమె శరీరంపై గంగాజలాన్ని చిలకరించాడు. అప్పుడు ఆ దేవి తేజోవంతమైన గౌరవర్ణంతో అలరారింది. అందుకే ఈ దేవి మహాగౌరిగా పిలువబడింది. దసరా మహోత్సవాల ఎనిమిదవ రోజున ఈ దేవిని పూజిస్తారు. ఈ దేవిని పూజించడం వలన సకల పాపాలు నశిస్తాయని, కష్టాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది.

**నంది వాహనసేవ**

ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఈ రోజు (18.10.2026) నందివాహనసేవ జరిపించబడుతుంది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, నందివాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయబడుతాయి.

## జన్వాడలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు!

- **అంబేద్కర్ నగర్‌లో శంకర్‌పల్లి ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు లింగం సాయికుమార్ ఆధ్వర్యంలో వేడుకలు**
- **ఆటపాటలతో సందడిగా బతుకమ్మ సంబరాలు**
- **జన్వాడ చెరువులో గంగమ్మ ఒడికి గౌరమ్మ**

**శంకర్ పల్లి, అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు జన్వాడ గ్రామంలోని అంబేద్కర్ నగర్‌లో అంబరాన్నంటాయి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి జోన్,నార్సింగి-45, గండిపేట్-126 పరిధిలో జన్వాడ గ్రామంలో శంకర్‌పల్లి ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు లింగం సాయికుమార్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్‌లోని ఆడపడుచులు సాంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించారు. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మల చుట్టూ చేరి,



ఆటపాటలతో సందడి చేశారు. యువతీ యువకులు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొనడంతో అంబేద్కర్ నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఆనందాన్ని నింపింది.సాంప్రదాయ పాటలు, కోలాటాలు, సామూహిక బతుకమ్మ ఆటలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా జన్వాడ చెరువు వద్దకు తీసుకెళ్లి, గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్న మహిళలు, యువతీ యువకులు సంతోషంగా తమ తమ ఇళ్లకు చేరుకున్నారు.





## రేణుక ఎల్లమ్మ దుర్గామాత మండపంలో మహా అన్నదానం

**కోటగిరి అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**
కోటగిరి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దుర్గాష్టమి సందర్భంగా దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు మధ్యాహ్నం భక్తుల సౌకర్యార్థం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాధాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు, చిన్నారులు,భవాని మాల ధారణ స్వాములు, కండువాధారణ స్వాములు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల పై పోలీసుల దాడులు

- **రూ.74.50 లక్షలు స్వాధీనం**
- **పలువురిపై కేసు నమోదు చేసిన పోలీసులు**



**కోటగిరి అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**
కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతంగల్ మండల కేంద్రంలో వడ్డీ వ్యాపారుల ఇండ్లపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి భారీగా నగదును స్వాధీనం చేసుకుని పలువురుపై కేసు నమోదు చేశారు. కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.... నిజామాబాద్ సిపి ఆదేశాల మేరకు,
కోటగిరి పోలీసులు మూడుప్రత్యేక బృందాలుగా ఏర్పడి సుమారు 10 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.74 లక్షల 50 వేల నగదుతో పాటు పలు ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, ప్రామిసరీ నోట్లను స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తులను విచారించారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. వారిపై చీటింగ్, మనీ లాండరింగ్ చట్టానికి సంబంధించిన కేసులు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## కొత్తగూడ మండలంలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు

**కొత్తగూడ,అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు కొత్తగూడ మండలంలో అంబరాన్నంటాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు.
రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను స్థానిక మహిళలు, యువతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ పండుగ సందడిని రెట్టింపు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించారు. చివరి రోజు సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి, సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనడంతో ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ, భావితరాలకు అందించాలనే సంకల్పంతో మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కొత్తగూడ మండలంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పాయి.



## శంషాబాద్ లో దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

- **అమ్మవారిని దర్శించుకున్న అన్నదాతలు కారింగుల శేషి గౌడ్, బండారి శ్రీనివాస్**

**శంషాబాద్ అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**
గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ డివిజన్ పరిధిలోని బస్టాండ్ వద్ద విజయ గణపతి ఆలయం ముందు జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవాలు 8వరోజుకు చేరాయి. ఆదివారం రోజు శంషాబాద్ అమ్మవారిని అన్న దాతలు దర్శించుకున్న అన్నదాతలు కారింగుల శేషి గౌడ్, బండారి శ్రీనివాస్, మాదిరెడ్డి రాజు రెడ్డి, అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. శంషాబాద్ బస్టాండ్ జై గణపతి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ లో పాల్గొన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు నందీశ్వర్, పూజలు అనంతరం మహిళలు అమ్మవారికి మొక్కలతో పాటు బియ్యాన్ని సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విజయ గణపతి మార్కెట్ వ్యాపారస్తులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మూడేళ్లలో అభివృద్ధి దిశగా ముధోల్ నియోజకవర్గం..

- **ఎమ్మెల్యే కాగానే సిరాల ప్రాజెక్టు పునర్నిర్మాణానికి శ్రీకారం.. ఏడాదిలోనే రూ.12 కోట్లతో పనులు**

**నిర్మల్ జిల్లా,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**
ముధోల్ నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తాను మొదటగా చేపట్టిన పని సిరాల ప్రాజెక్టు పునర్నిర్మాణమేనని, రూ.12 కోట్ల నిధులతో ఏడాదిలోపే పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఆదివారం భైంసా మండలంలోని సిరాల గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న ఐకేపీ భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.

**రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యం..**
భారీ వర్షాల కారణంగా సిరాల ప్రాజెక్టు కట్ట తెగిపోయిన సమయంలో తాను స్వయంగా అక్కడికి వచ్చానని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చి, పనులను పూర్తి చేయడం ద్వారా రైతులకు సాగునీరు అందించే చర్యలు తీసుకున్నామని వివరించారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రబీ పంటకు సిరాల ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించే అంశంపై సంబంధిత అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు.

**రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు..**
గత పదేళ్లలో రోడ్ల నిర్మాణానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రస్తుతం ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు హామ్ పథకం కింద నియోజకవర్గంలో తొలి దశలో 230 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, రాబోయే రెండేళ్లలో మరింత పెద్ద మొత్తంలో నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టి రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తామని వెల్లడించారు.

**అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు..**
గత ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు ఇళ్ల మంజూరులో జాప్యం జరగడంతో ప్రతి గ్రామం నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్ద సంఖ్యలో వినతులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.



ప్రభుత్వం తొలి విడతలో 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 1,000 ఇళ్లు మంజూరు చేసిందని చెప్పారు. మంజూరైన ఇళ్లతో పాటు అర్హులైన పేదలకు తన కోటా పరిధిలోనూ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి..**
విద్య, వైద్యం, సాగునీరు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. తాను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చానని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..**
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌తో పాటు ఎంపీవో ప్రదీప్, ఏపీఎం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, సర్పంచులు పండిత్‌రావు పటేల్, సిరం సుష్మారెడ్డి, సిరం రాజమణి, శ్రీనివాస్, మారుతి, సుధాకర్, నాయకులు సదాశివ్, బాలాజీ పటేల్, మోహన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గౌతమి గోల్డ్ పత్తితో అధిక దిగుబడి సాధించే అవకాశం..

- **వేద సీడ్స్ క్షేత్ర ప్రదర్శనకు రైతుల విశేష స్పందన**
- **పంటను పరిశీలించి సంతృప్తి వ్యక్తం**
- **చేసిన సుమారు 300 మంది రైతులు**

**నిర్మల్ జిల్లా,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**
నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మాంజ్రీ గ్రామంలో ప్రముఖ విత్తన సంస్థ వేద సీడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గౌతమి గోల్డ్ పత్తి రకం క్షేత్రస్థాయి ప్రదర్శనకు రైతుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన రైతు దొంకేశ్వర్ మల్లేష్ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు పరిసర గ్రామాల నుంచి సుమారు 300 మంది రైతులు హాజరై పత్తి పంట ఎదుగుదల, కాయల పరిమాణం, దిగుబడి అంచనాలను పరిశీలించారు. పంట తీరుపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**నాణ్యమైన విత్తనాలే లక్ష్యం..**
ఈ సందర్భంగా వేద సీడ్స్ రీజినల్ మేనేజర్ రామ్మోహన్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తమ సంస్థ నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తూ వారి విశ్వాసాన్ని చూరగొంటోందని తెలిపారు. 'గౌతమి గోల్డ్' పత్తి రకం ప్రత్యేకతలను వివరిస్తూ పెద్ద కాయలు, అధిక బరువు వంటి లక్షణాలు ఈ రకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. రసం పీల్చే పురుగులు, గులాబీ రంగు పురుగుల ప్రభావాన్ని తట్టుకునే లక్షణాలు ఉన్నాయని వివరించారు. తక్కువ కాల పరిమితిలో పంట చేతికి వచ్చే అవకాశం ఉండటంతో తదుపరి పంట సాగుకు కూడా అనుకూలంగా ఉంటుందని తెలిపారు.

**ఎకరాకు 14 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం..**
కనకదుర్గ ట్రేడర్స్ అధినేత, డిస్ట్రిబ్యూటర్ రాజశేఖర్ సేట్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ మంజ్రీలోని గౌతమి గోల్డ్ పత్తి పంట ఆశాజనకంగా ఎదిగిందని పేర్కొన్నారు. పంట ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే ఎకరాకు సుమారు 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పంటను స్వయంగా పరిశీలించడం ద్వారా విత్తన రకం పనితీరును తెలుసుకునే అవకాశం రైతులకు లభించిందన్నారు.

**రైతులకు అవగాహన కల్పించడమే లక్ష్యం..**
క్షేత్ర ప్రదర్శనల ద్వారా వివిధ పత్తి రకాల పనితీరును రైతులకు ప్రత్యక్షంగా వివరించడం, సాగులో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు పంట ఎదుగుదల, కాయల తీరు, దిగుబడి అవకాశాలను పరిశీలించి తమ అభిప్రాయాలను వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో మంజ్రీ గ్రామ సర్పంచ్ తాళ్ల మారుతి,వేద సీడ్స్ ప్రతినిధులు ప్రశాంత్, మహేష్,వెంకటరమణ, కనకదుర్గ రాజు,భాగ్యలక్ష్మి టెండర్స్‌కు చెందిన మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాందాస్, పోతన్న,రమేష్,హన్మాండ్లు,రవి పటేల్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




## దసరా వేళ పెను విషాదం.. అక్కాతమ్ముడు దుర్మరణం!

- **వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టిన థార్ కారు.. చిన్నారికి తీవ్ర గాయాలు**

**రంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 18 (ప్రజాక్షేత్రం):**
దసరా పండుగ వేళ ఆ కుటుంబంలో పెను విషాదం నెలకొంది. పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా గడపాలన్న ఆశలు ఒక్క క్షణంలో ఆవిరయ్యాయి. అక్కను, చిన్నారి మేనకోడలిని పండుగకు ఇంటికి తీసుకొస్తుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కాతమ్ముడు ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు స్కూటీపై ప్రయాణిస్తున్న మూడున్నరేళ్ల చిన్నారి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగిన ఈ విషాద ఘటన పెద్ద అంబర్‌పేట గ్రామంలో తీవ్ర కలకలం రేపింది.

**వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీ..**
హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్,శంకరయ్య, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేటకు చెందిన జంగయ్య కుమార్తె బైండ్ల రేఖను శంషాబాద్ సమీపంలోని సుల్తాన్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. రేఖకు మూడున్నరేళ్ల కుమార్తె సర్విత ఉంది. జంగయ్య సోదరుడి కుమారుడు ఏదుల్ల నవీన్ (25) తన అక్క రేఖ, చిన్నారి సర్వితను దసరా పండుగకు ఇంటికి తీసుకురావడానికి సుల్తాన్‌పల్లికి వెళ్లాడు. అక్కడి నుంచి ముగ్గురూ స్కూటీ (టీజీ 07 జీ 2690)పై తిరుగు ప్రయాణమయ్యారు.
ఈ క్రమంలో హయత్‌నగర్ బస్‌స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోగానే.. వెనుక నుంచి వేగంగా వచ్చిన ఎరుపు రంగు థార్ కారు (టీజీ 07 పీ 2511) స్కూటీని బలంగా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. కారు అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఢీకొన్న ధాటికి స్కూటీ అదుపుతప్పి కారు కింద ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో రేఖ, నవీన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

**తీవ్ర గాయాల పాలైన సర్విత ను ఆస్పత్రికి తరలింపు**
ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారి సర్వితను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. తల్లిని, మేనమామను కోల్పోయిన చిన్నారి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. పండుగకు ఎంతో ఆశతో బయలుదేరిన ముగ్గురిలో ఇద్దరు విగతజీవులుగా మారడం, చిన్నారి తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలవడం స్థానికులను కలచివేసింది.

**పెద్ద అంబర్‌పేటలో విషాదఛాయలు**
దసరా పండుగకు కుమార్తె, కుమారుడు, మనవరాలితో కలిసి సంతోషంగా గడపాలని ఆశించిన జంగయ్య కుటుంబానికి తీరని శోకం మిగిలింది. ఒకే ప్రమాదంలో ఇద్దరు కుటుంబ సభ్యులను కోల్పోవడంతో ఆ ఇంట విషాదం అలుముకుంది. పెద్ద అంబర్‌పేట గ్రామంలోనూ విషాదఛాయలు కమ్ముకున్నాయి. పండుగ వేళ కుటుంబంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

**కేసు నమోదు.. పోలీసుల దర్యాప్తు**
మృతులు బైండ్ల రేఖ, ఏదుల్ల నవీన్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్,శంకరయ్య తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.





## నామినేషన్ల వివరాలు వెల్లడించిన ఆత్మకూరు మునిసిపల్ కమిషనర్ఎస్.బేబీ

- **ఆత్మకూరు మున్సిపాలిటీలో మూడు రోజులుగా ప్రశాంతంగా కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ**
- **ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నామినేషన్ల స్వీకరణ**
- **ఇప్పటివరకు వార్డు సభ్యులుగా 202 మంది, చైర్‌పర్సన్ అభ్యర్థులుగా 10 మంది నామినేషన్లు.**
- **నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 21న అవకాశం**
- **ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటన**

**ఆత్మకూరు అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**
ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబీ తుది అభ్యర్థుల జాబితా ఆధారంగా బ్యాలెట్ పేపర్ల రూపకల్పన చేస్తున్నామన్నామని, అనంతరం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబీ మాట్లాడుతూ చైర్‌పర్సన్ అభ్యర్థుల పార్టీ వారీగా టీడీపీ తరఫున-5, వైఎస్సార్‌సీపీ తరఫున-5, మొత్తం చైర్‌పర్సన్ అభ్యర్థులు-10 మంది, వార్డు సభ్యుల నామినేషన్ల బీజేపీ-03, సీపీఐ-01, సీపీఎం-03, ఐఎన్ సి01, తెలుగుదేశం పార్టీ-56, వైఎస్సార్‌సీపీ-105, జనసేన-05, ఎస్ డి పి ఐ 01, స్వతంత్ర అభ్యర్థులు-27, మొత్తం వార్డు సభ్యుల నామినేషన్లు-202 నామినేషన్ వచ్చాయని అన్నారు.



## మండలంలో అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

- **రాస్నంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.**

**యాలాల అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**
యాలాల మండలంలోని అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు చూడముచ్చటగా సాగాయి. ఆదివారం రాస్నం రచ్చ కట్ట దగ్గర బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల వ్యాపితంగా కూడా సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ కావలి సురేఖ, ఉప సర్పంచ్ ఈడ్గి శిరీష, మాజీ ఉపసర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గుడ్ల మల్లికార్జున్, గాండ్ల వీరన్న, గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



## గోపులారంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు!

- **సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సనోళ్ల జయంత్ ఆధ్వర్యంలో వేడుకలు**
- **ఆటపాటలతో సందడిగా సాగిన పూల పండుగ**
- **పెద్దఎత్తున పాల్గొన్న మహిళలు, యువతీ యువకులు, గ్రామస్థులు**

**శంకర్ పల్లి, అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు శంకర్‌పల్లి మండలం గోపులారం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గోపులారం గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సనోళ్ల జయంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు, ఆడపడుచులు చేరి సాంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆటపాటల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామస్థులంతా కలిసికట్టుగా జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను అలంకరించి, గౌరమ్మకు పూజలు నిర్వహించారు. బతుకమ్మ పాటలు, ఆటలతో గ్రామంలో సందడి నెలకొనగా, చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ వేడుకల్లో భాగస్వాములయ్యారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేలా పండుగ వేడుకలను నిర్వహించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తొండ కల్పన, గొట్టయ్య, చీమల సాయికుమార్, చిల్కూరి శ్రీకాంత్, నర్సింహ, వినోద, మాజీ సర్పంచులు శ్రీనివాస్, బయ్యానంద్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## కౌకుంట్లలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**చేవెళ్ల, అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):** కౌకుంట్ల గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో మహిళలు సందడి చేయడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



## పండుగ సాయన్న జయంతిని జయప్రదం చేయాలి

- **బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**చేవెళ్ల, అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):** తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం ముదిరాజ్ సమాజానికి గర్వకారణమన్నారు. ఈ నెల 22న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే జయంతి వేడుకలకు ముదిరాజ్ సోదరులు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్‌తో పాటు చేవెళ్ల నియోజకవర్గంలోని పలు మండలాల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరులో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**శంకర్‌పల్లి, అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):** శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరు గ్రామంలో సర్పంచ్ బండ లక్ష్మి నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఐకమత్యంతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



# చెడుపై మంచి విజయం..
# ధర్మానికి జయకేతనం!

- **దసరా ధర్మానికి ప్రతీక...**
- **దుర్గమ్మకు నీరాజనాలు..**





దసరా వచ్చిందంటే దేశమంతా పండుగ శోభతో కళకళలాడుతుంది. వీధులు విద్యుత్ దీపాలతో మెరిసిపోతాయి. ఆలయాలు భక్తులతో కిటకిటలాడతాయి. అమ్మవారి మండపాలు సందడిగా మారతాయి. కొత్త బట్టలు, పూజలు, ఆయుధపూజలు, జమ్మి ఆకుల మార్పిడి, రావణ దహనం.. ఇలా విజయదశమి వేడుకలు ఉత్సాహంగా సాగుతాయి. అయితే ఈ సంబరాల మధ్య సమాజం తనను తాను ఒక ప్రశ్న వేసుకోవాలి. చెడుపై మంచి సాధించిన విజయాన్ని పండుగగా జరుపుకుంటున్నాం.. మరి మన జీవితాల్లో చెడును ఓడించగలుగుతున్నామా?
దసరా కేవలం ఆచారాల సమాహారం కాదు. అది ధర్మానికి ప్రతీక. అన్యాయంపై న్యాయం సాధించిన విజయానికి గుర్తు. అహంకారంపై వినయం, దుర్మార్గంపై ధర్మం, నిరాశపై ఆశ గెలవగలవనే విశ్వాసానికి ప్రతిరూపం. ఈ పండుగ మనకు ఇచ్చే సందేశం స్పష్టమైనది—చెడు ఎంత బలంగా కనిపించినా, దాన్ని ఎదుర్కొనే ధైర్యం, సంకల్పం ఉంటే మంచి గెలుస్తుంది. కానీ ఆ సందేశాన్ని పండుగ రోజుకే పరిమితం చేస్తే విజయదశమి అసలు ఉద్దేశమే నీరుగారిపోతుంది.

**మహిషాసురుడిపై విజయం..**
**మహిళల భద్రతకు భరోసా ఎక్కడ?**

దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన గాథ శక్తికి, ధైర్యానికి, దుష్టశక్తులపై పోరాటానికి ప్రతీకగా నిలుస్తుంది. చెడును ఎదిరించడానికి శక్తి ఒక్కటే సరిపోదు; ఆ శక్తికి ధర్మబద్ధమైన లక్ష్యం కూడా అవసరమని ఈ కథ చెబుతుంది. అందుకే నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో పూజిస్తూ స్త్రీశక్తిని గౌరవిస్తాం.
కానీ పండుగ వేడుకల్లో స్త్రీశక్తిని కీర్తిస్తూ, వాస్తవ జీవితంలో మహిళల గౌరవాన్ని కాపాడలేకపోతే మన ఆరాధనలో అర్థం ఏముంటుంది? మహిళలపై వేధింపులు, హింస, వివక్ష, వరకట్న వేధింపులు, బాలికల భద్రతపై ఆందోళనలు సమాజాన్ని ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. ఇంటి నుంచి కార్యాలయం వరకు, విద్యాసంస్థ నుంచి ప్రజా రవాణా వరకు మహిళలు గౌరవంగా, భయం లేకుండా జీవించగల వాతావరణం కల్పించడమే నిజమైన స్త్రీపూజ.
మహిళను దేవతగా పూజించడం ఎంత ముఖ్యమో, ఆమెను సమాన హక్కులు కలిగిన మనిషిగా గౌరవించడం అంతకంటే ముఖ్యం. ఆమె నిర్ణయాలను గౌరవించడం, విద్యకు అవకాశాలు కల్పించడం, ఉద్యోగాల్లో సమానత్వాన్ని పాటించడం, అన్యాయం జరిగితే బాధితురాలికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అమ్మవారి ముందు వెలిగించే దీపం మన ఇళ్లలోనే కాదు, మన ఆలోచనల్లోనూ వెలుగు నింపాలి.

**రావణుడి పది తలలు కాలుతున్నాయి..**
**మనలోని పది దుర్గుణాల సంగతేంటి?**

రామాయణంలో రావణుడు అపారమైన జ్ఞానం, శక్తి, సామర్థ్యం కలిగినవాడిగా వర్ణించబడతాడు. అయినప్పటికీ అహంకారం, అధర్మం, ఇతరుల హక్కులను గౌరవించకపోవడం అతని పతనానికి కారణమయ్యాయి. ఈ గాథ ఇచ్చే సందేశం ఒక్కటే—జ్ఞానం ఉన్నంత మాత్రాన మనిషి గొప్పవాడు కాలేడు; ఆ జ్ఞానాన్ని ధర్మబద్ధంగా ఉపయోగించినప్పుడే అతని వ్యక్తిత్వానికి విలువ పెరుగుతుంది.
విజయదశమి సందర్భంగా రావణుడి దిష్టిబొమ్మను దహనం చేయడం చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తుంది. కానీ అహంకారం, అసూయ, ద్వేషం, లోభం, క్రోధం, మోసం, వివక్ష, అధికార దుర్వినియోగం, స్వార్థం, అన్యాయాన్ని మనలోనే పెంచుకుంటే బయట దిష్టిబొమ్మను కాల్చడం వల్ల ప్రయోజనం ఏమిటి?
ఇతరుల తప్పులను ఎత్తిచూపే ముందు మన ప్రవర్తనను పరిశీలించుకోవాలి. అధికారంలో ఉన్నవారు ప్రజాసేవను వ్యాపారంగా మార్చకూడదు. వ్యాపారులు లాభం కోసం వినియోగదారులను మోసం చేయకూడదు. ఉద్యోగులు బాధ్యతలను నిర్లక్ష్యం చేయకూడదు. కుటుంబాల్లో ఒకరిపై మరొకరు ఆధిపత్యం చెలాయించకూడదు. ప్రతి మనిషి తన స్థాయిలో నిజాయితీగా వ్యవహరించినప్పుడే సమాజంలో మార్పు మొదలవుతుంది.
దిష్టిబొమ్మకు నిప్పంటించడం ఒక ఆచారం కావచ్చు.. మనలోని దుర్గుణాలను వదిలించుకోవడం మాత్రం నిజమైన విజయదశమి.

**అవినీతిపై ఉపన్యాసాలు కాదు.. ఆచరణలో నిజాయితీ కావాలి!**

అవినీతి సమాజ అభివృద్ధిని లోపలినుంచి దెబ్బతీసే ప్రమాదకరమైన దురలవాటు. ప్రజలకు అందాల్సిన సేవలకు లంచాలు అడగడం, అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోవడం, నిబంధనలను పక్కనపెట్టి అక్రమ లాభాలు పొందడం వంటి చర్యలు వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. అవినీతి వల్ల నష్టపోయేది కేవలం ప్రభుత్వ ఖజానా కాదు; సామాన్యుడి హక్కులు, అవకాశాలు, భవిష్యత్తు కూడా.
పండుగల సమయంలో ధర్మం గురించి మాట్లాడటం సులభం. కానీ రోజువారీ జీవితంలో నిజాయితీని పాటించడం అసలైన పరీక్ష. లంచం ఇవ్వకుండా, తీసుకోకుండా ఉండటం; తప్పు జరిగితే ప్రశ్నించడం; ప్రజాధనాన్ని కాపాడటం; బాధ్యతాయుతంగా ఓటు వేయడం వంటి చర్యలతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది. అవినీతిని కేవలం రాజకీయ నాయకులకు లేదా ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పరిమితం చేయలేం. ఎక్కడ అక్రమ లాభం కోసం నిబంధనలను ఉల్లంఘించినా, ఎక్కడ అర్హతను పక్కనపెట్టి అనర్హతకు ప్రాధాన్యం ఇచ్చినా, ఎక్కడ మోసాన్ని సమర్థించినా అక్కడ వ్యవస్థ బలహీనపడుతుంది. తప్పును చూసి మౌనంగా ఉండటం కూడా దానికి పరోక్షంగా బలం చేకూర్చవచ్చు.
నిజాయితీగల పాలన, పారదర్శక నిర్ణయాలు, వేగవంతమైన న్యాయం, బాధ్యతాయుతమైన పౌరసమాజం కలిసినప్పుడే అవినీతిపై పోరాటం ఫలిస్తుంది. విజయదశమి సందేశం మనకు గుర్తుచేసేది కూడా ఇదే—అధర్మాన్ని గుర్తించడం మాత్రమే కాదు, దాన్ని ఎదుర్కొనే ధైర్యం చూపాలి.

**కులం, మతం, ప్రాంతం పేరుతో చీలికలు..**
**ధర్మవిజయానికి అవే అడ్డుగోడలు!**

భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. భాషలు వేరు, సంప్రదాయాలు వేరు, ఆరాధనా పద్ధతులు వేరు అయినా ప్రజల మధ్య పరస్పర గౌరవం, సహజీవనం, మానవత్వం దేశ బలానికి పునాది. అయితే కులం, మతం, ప్రాంతం, భాష పేరుతో ద్వేషాన్ని పెంచడం సమాజాన్ని బలహీనపరుస్తుంది.
దసరా వంటి పండుగలు ప్రజలను ఒకచోట చేర్చాలి. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ ఆనందాన్ని పంచుకోవాలి. కానీ పండుగ పేరుతో ఇతరుల విశ్వాసాలను కించపరచడం, సామాజిక విభేదాలను రెచ్చగొట్టడం, బలహీన వర్గాలను అవమానించడం పండుగ ఆత్మకు విరుద్ధం.
మన అభిప్రాయాలు వేరుగా ఉండవచ్చు. మన ఆచారాలు భిన్నంగా ఉండవచ్చు. కానీ ఒకరి గౌరవాన్ని మరొకరు కాపాడుకోవడం నాగరిక సమాజ లక్షణం. భిన్నత్వాన్ని శత్రుత్వంగా కాకుండా బలంగా చూడగలిగితేనే సమాజంలో శాంతి నెలకొంటుంది.
ధర్మం అంటే మనకు నచ్చినవారిని మాత్రమే ఆదరించడం కాదు. మనకు భిన్నంగా ఆలోచించే వ్యక్తి హక్కులను కూడా గౌరవించడం. బలహీనుడికి అండగా నిలవడం. అన్యాయం ఎవరిపై జరిగినా దాన్ని అన్యాయంగానే చూడటం. ఈ విలువలు జీవితాల్లో అమలైనప్పుడే పండుగలు సామాజిక ఐక్యతకు వేదికలవుతాయి.

**రైతు కన్నీరు తుడవని పండుగ..**
**సంపూర్ణ సంతోషం ఎలా అవుతుంది?**

దేశానికి అన్నం పెట్టే రైతు కష్టాలు సమాజం నిర్లక్ష్యం చేయలేని వాస్తవం. వాతావరణ మార్పులు, సాగు ఖర్చుల పెరుగుదల, మార్కెట్ ధరల్లో అనిశ్చితి, నీటి కొరత, అప్పుల భారం వంటి సమస్యలు అనేక మంది రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పంట చేతికొచ్చే వరకు రైతు పడే శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటుంది.
దసరా పండుగ వ్యవసాయ జీవనంతోనూ ముడిపడి ఉంది. ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పడం, కొత్త ఆశలతో ముందుకు సాగడం మన సంప్రదాయాల్లో భాగం. అలాంటి పండుగ వేళ రైతు సంక్షేమాన్ని చర్చించడం అత్యవసరం. సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, అందుబాటులో ఎరువులు, సమర్థవంతమైన పంటల బీమా, గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణసాయం వంటి అంశాలపై పాలకులు నిరంతర దృష్టి పెట్టాలి. రైతు సమస్యలు పండుగల సమయంలో మాత్రమే చర్చకు రావడం సరిపోదు. వ్యవసాయ విధానాల్లో స్థిరత్వం, మార్కెట్ వ్యవస్థలో పారదర్శకత, పంట నష్టాలకు వేగవంతమైన పరిహారం అవసరం. రైతు కుటుంబాలకు విద్య, వైద్యం, సామాజిక భద్రత అందుబాటులో ఉండాలి. పండుగకు కొనుగోలు చేసే ప్రతి వస్తువు వెనుక ఎవరో ఒకరి శ్రమ ఉంటుంది. ఆ శ్రమకు గౌరవం ఇచ్చినప్పుడే మన పండుగ సంబరాలకు నిజమైన అర్థం వస్తుంది. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది; గ్రామం బాగుంటేనే దేశం బలపడుతుంది.

**యువతకు ఉద్యోగాలు.. మహిళలకు భద్రత..**
**పేదలకు న్యాయం: ఇవే నిజమైన విజయాలు!**

దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని తరచూ చెబుతాం. కానీ యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పరిశోధనకు ప్రోత్సాహం కల్పించడంలో నిరంతర కృషి అవసరం. చదువుకున్న యువత తమ ప్రతిభకు తగిన అవకాశాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు తగ్గాలి. ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధి, పారిశ్రామిక వృద్ధి, కొత్త ఆవిష్కరణలకు అనుకూల వాతావరణం ఏర్పడాలి.
యువతలో నిరాశ పెరగకుండా మార్గదర్శకత్వం, నైపుణ్య శిక్షణ, మానసిక ఆరోగ్యంపై అవగాహన, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రోత్సాహం అవసరం. అదే సమయంలో యువత కూడా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి. తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా వాస్తవాలను పరిశీలించాలి. ద్వేషపూరిత ప్రచారానికి దూరంగా ఉండాలి. సమాజానికి ఉపయోగపడే ఆలోచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
పేదరికం వల్ల ఏ చిన్నారి చదువుకు దూరం కాకూడదు. ఆర్థిక స్థోమత లేక ఏ కుటుంబమూ వైద్యసేవలను వదులుకోకూడదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరాలి. సంక్షేమం కేవలం ప్రకటనల్లో కాకుండా ప్రజల జీవితాల్లో మార్పుగా కనిపించాలి.
పండుగ సందర్భంగా పంచే మిఠాయిలు కొద్దిసేపు ఆనందాన్ని ఇస్తాయి. కానీ ఒక విద్యార్థికి విద్యావకాశం కల్పించడం, అవసరంలో ఉన్న కుటుంబానికి తోడుగా నిలవడం, ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న యువకుడికి మార్గనిర్దేశం చేయడం దీర్ఘకాలిక ఆనందాన్ని అందిస్తాయి. ఇతరుల జీవితాల్లో వెలుగు నింపడం కూడా ధర్మవిజయంలో భాగమే.

**పర్యావరణాన్ని కాపాడుదాం.. ప్రకృతితోనే పండుగ అందం!**

పండుగలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. అయితే వేడుకల ఉత్సాహంలో పర్యావరణాన్ని విస్మరించకూడదు. ప్లాస్టిక్ వ్యర్థాలు, అధిక శబ్దం, గాలి కాలుష్యం, నీటి వృథా వంటి సమస్యలు ప్రజల ఆరోగ్యాన్ని, ప్రకృతి సమతుల్యతను ప్రభావితం చేస్తాయి.
వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించడం సాధ్యమే. పునర్వినియోగించగల అలంకరణ సామగ్రిని ఉపయోగించడం, వ్యర్థాలను వేరు చేసి సక్రమంగా పారవేయడం, నీటిని పొదుపు చేయడం, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం వంటి చిన్న చర్యలు పెద్ద మార్పుకు దోహదపడతాయి. పండుగ తర్వాత వీధులు, చెరువులు, ప్రజా ప్రదేశాలు చెత్తతో నిండిపోకుండా నిర్వాహకులు, స్థానిక సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలి.
ప్రకృతిని గౌరవించడం మన సంప్రదాయాల్లో అంతర్భాగం. చెట్లను, నీటిని, భూమిని కాపాడటం భవిష్యత్ తరాలకు మనం అందించే గొప్ప బహుమతి. పండుగను ఆనందంగా జరుపుకోవడమే కాదు, దాని తర్వాతి రోజున కూడా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.

**తెలంగాణ దసరా.. సంస్కృతి, సంప్రదాయం, ఆత్మగౌరవాల సంగమం!**

తెలంగాణలో దసరా వేడుకలకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. బతుకమ్మ ఉత్సవాలు, అమ్మవారి పూజలు, జమ్మి ఆకుల మార్పిడి, కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల కలయిక పండుగకు ప్రత్యేక శోభను తీసుకొస్తాయి. ప్రాంతీయ ఆచారాలు, జానపద కళలు, స్థానిక సంప్రదాయాలు తరతరాలుగా ప్రజల జీవనంలో భాగమయ్యాయి.
బతుకమ్మ పండుగ ప్రకృతితో మన అనుబంధాన్ని, మహిళల సాంస్కృతిక పాత్రను, సామూహిక ఐక్యతను ప్రతిబింబిస్తుంది. పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ జరుపుకునే ఈ వేడుక తెలంగాణ ప్రత్యేకతను చాటుతుంది. దసరా సందర్భంలో జరిగే కలయికలు కుటుంబ బంధాలను బలోపేతం చేస్తాయి. పెద్దల ఆశీర్వాదాలు, చిన్నల ఉత్సాహం, పరస్పర శుభాకాంక్షలు పండుగకు మానవీయతను జోడిస్తాయి.
జమ్మి ఆకులను బంగారానికి ప్రతీకగా భావించి పంచుకోవడం శుభం, స్నేహం, సౌభాగ్యాన్ని కోరుకునే సంప్రదాయం. ఈ ఆచారాన్ని కేవలం ఒక ఆచరణగా కాకుండా, మనుషుల మధ్య అనుబంధాన్ని పునరుద్ధరించే అవకాశంగా చూడాలి. పాత విభేదాలను పక్కనపెట్టి పలకరించుకోవడం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, కుటుంబాల్లో పరస్పర గౌరవాన్ని పెంపొందించడం పండుగను మరింత అర్థవంతం చేస్తాయి. సంప్రదాయాలను కాపాడటం అంటే వాటి రూపాన్ని మాత్రమే కొనసాగించడం కాదు; వాటి వెనుక ఉన్న మంచితనాన్ని కూడా నిలబెట్టడం. తెలంగాణ సంస్కృతిలోని ఆత్మీయత, ఆతిథ్యం, శ్రమకు గౌరవం, సమాజంతో కలిసి జీవించే తత్వం కొత్త తరాలకు అందాలి.

**పండుగ సందేశం ఒక్కరోజుకే పరిమితం కాకూడదు!**

దసరా రోజు మంచి మాటలు చెప్పడం, ధర్మం గురించి ప్రసంగించడం, పూజలు చేయడం మంచిదే. కానీ ఆ విలువలు మరుసటి రోజు నుంచి కనుమరుగైతే పండుగ ప్రభావం పరిమితంగానే మిగులుతుంది. నిజమైన మార్పు మన ప్రవర్తనలో కనిపించాలి. కుటుంబంలో పరస్పర గౌరవం, కార్యాలయంలో బాధ్యత, ప్రజాజీవితంలో నిజాయితీ, సమాజంలో సమానత్వం, ప్రకృతి పట్ల శ్రద్ధ—ఇవన్నీ రోజువారీ జీవితంలో భాగం కావాలి.
పిల్లలకు పండుగ కథలు చెప్పేటప్పుడు వాటి నీతిని కూడా వివరించాలి. రాముడి విజయాన్ని చెప్పేటప్పుడు ధర్మబద్ధమైన నిర్ణయాల విలువను తెలియజేయాలి. దుర్గాదేవి శక్తిని వివరించేటప్పుడు మహిళల గౌరవం, ఆత్మరక్షణ, సమాన హక్కుల గురించి చర్చించాలి. రావణుడి పతనాన్ని చెప్పేటప్పుడు అహంకారం, అధికారం దుర్వినియోగం చివరకు నష్టానికే దారితీస్తాయని అర్థమయ్యేలా చెప్పాలి.
ప్రతి కుటుంబం ఒక మంచి నిర్ణయం తీసుకుంటే, ప్రతి పాఠశాల ఒక విలువను బోధిస్తే, ప్రతి కార్యాలయం నిజాయితీకి ప్రాధాన్యం ఇస్తే, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతతో పనిచేస్తే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుంది. మార్పు కోసం ఎదురు చూడటమే కాదు, మన వంతు బాధ్యతను నిర్వర్తించడం కూడా అవసరం.

**విజయదశమి పిలుపు.. చెడును కాల్చండి, మంచిని ఆచరించండి!**

దసరా మనకు అందించే గొప్ప సందేశం ఆశ. చీకటి ఎంత విస్తరించినా వెలుగు దారి చూపగలదు. అన్యాయం ఎంత బలంగా కనిపించినా న్యాయం కోసం నిలబడే వ్యక్తుల సంకల్పం మార్పును తీసుకురాగలదు. చెడు ఒక్కరోజులో అంతం కాకపోవచ్చు. కానీ దాన్ని అంగీకరించకుండా, ప్రశ్నిస్తూ, చట్టబద్ధంగా ఎదుర్కొంటూ ముందుకు సాగితే సమాజం మెరుగుపడుతుంది.
విజయదశమి సందర్భంగా మనం కొన్ని సంకల్పాలు చేసుకోవాలి. అవినీతిని ప్రోత్సహించకూడదు. మహిళల గౌరవాన్ని కాపాడాలి. కుల, మత, ప్రాంతీయ ద్వేషాలకు దూరంగా ఉండాలి. పేదలకు, బలహీనులకు అండగా నిలవాలి. రైతుల శ్రమను గౌరవించాలి. యువతకు అవకాశాలు కల్పించే విధానాలకు మద్దతు ఇవ్వాలి. పర్యావరణాన్ని పరిరక్షించాలి. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి.
దసరా వేడుకల్లో వెలిగించే దీపాలు మన ఇళ్లను మాత్రమే కాదు, మన ఆలోచనలను కూడా ప్రకాశింపజేయాలి. రావణ దహనం మనకు వినోదంగా మిగలకూడదు; మనలోని అహంకారం, ద్వేషం, స్వార్థం, అన్యాయాన్ని తొలగించుకోవాలనే సంకల్పంగా మారాలి. అమ్మవారి ఆరాధన కేవలం పూజకు పరిమితం కాకుండా స్త్రీగౌరవం, ధైర్యం, న్యాయం పట్ల నిబద్ధతగా రూపాంతరం చెందాలి.
దిష్టిబొమ్మలు కాలిపోవడం దసరా సంప్రదాయం.. దుర్గుణాలు అంతం కావడం దాని అసలైన విజయం.

**రావణుడిని దహనం చేయడం వేడుక..**
**రావణత్వాన్ని ఓడించడం బాధ్యత.**

చెడుపై మంచి విజయం సాధించిందని చెప్పుకోవడం కాదు.. మన జీవితాల్లో మంచిని గెలిపించడమే విజయదశమి సారాంశం.
ఆ సందేశాన్ని మనసులో నిలుపుకొని, మాటల్లోనే కాదు చేతల్లోనూ ఆచరిస్తే ప్రతి రోజూ విజయదశమి అవుతుంది. అదే పండుగకు నిజమైన గౌరవం. అదే సమాజానికి అవసరమైన మార్పు. అదే ధర్మవిజయానికి అసలైన అర్థం.

**అందరికీ విజయదశమి శుభాకాంక్షలు!**



ఎం రవీందర్
సీనియర్ జర్నలిస్టు
780150 3777

19.10.2026
సోమవారం | హైదరాబాద్
ప్రజాక్షేత్రం
ప్రతి క్షణం.. ప్రజల పక్షం

## హైకోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డికి ఘన సత్కారం...

- శాలువాతో సన్మానించి భగవద్గీత అందజేసిన చేవెళ్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్.
- న్యాయవ్యవస్థలో తెలుగు బిడ్డ సత్తా - యువతకు స్ఫూర్తిగా మనీషా అనంత్ రెడ్డికి - అభినందనల వెల్లువ.



**శంకర్ పల్లి, అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**

న్యాయవ్యవస్లో తన ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న యువ న్యాయవాదిని, హైకోర్టు జూనియర్ జడ్జిగా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆదివారం మహాలింగాపురం గ్రామంలోనీ ఆమె నివాసంలో వెంకటేష్ మనీషా అనంత్ రెడ్డినీ కలిసి, శాలువాతో సత్కరించి, పవిత్ర భగవద్గీత పుస్తకాన్ని బహూకరించి అభినందనలు తెలిపారు. న్యాయం, ధర్మం, సత్యం అనే భగవద్గీత సూత్రాలను ఆమె తన న్యాయ ప్రస్థానంలో పాటించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ... "మనీషా అనంత్ రెడ్డి చిన్న వయసులోనే కష్టపడి చదివి, హైకోర్టు జూనియర్ జడ్జిగా ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. ముఖ్యంగా బీసీ, మహిళా వర్గాలకు ఆమె ఒక స్ఫూర్తి. ఆడపిల్లలు చదువుకుంటే ఏ స్థాయికి ఎదగగలరో ఆమె నిరూపించారు. న్యాయవ్యవస్థలో తెలుగు బిడ్డగా ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందించడంలో తనదైన ముద్ర వేయాలని కోరుకుంటున్నాం. ఆమెకు భగవద్గీత ఇవ్వడం వెనుక కారణం ఏమిటంటే, న్యాయమూర్తి ఎప్పుడూ ధర్మాన్ని వీడకూడదు. కృష్ణుడు అర్జునుడికి చెప్పినట్లుగా ధర్మాన్ని నిలబెట్టాలి" అని తెలిపారు.మనీషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ తనను కలిసి సత్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రాజ్యాంగానికి లోబడి, నిష్పక్షపాతంగా న్యాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

## నవదుర్గల దివ్య వైభవం

శైలపుత్రి — సతీదేవి మరో రూపం,
పర్వతరాజ తనయగా వెలసిన దివ్య స్వరూపం!
ఒక చేతిలో త్రిశూలం, మరో చేతిలో కమలం,
భక్తుల పాలిట అభయమిచ్చే అమ్మ కరుణామృతం!
బ్రహ్మచారిణి — తపస్సుకు ప్రతిరూపం,
జపమాల, కమండలాలతో తేజోవిరూపం!
సంకల్పమే బలం, బ్రహ్మచర్యమే ఆయుధం,
అమ్మ అనుగ్రహమే భక్తుల విజయసాధనం!
చంద్రఘంట — నుదుటిపై చంద్రుని అలంకారం,
సింహవాహనంపై అమ్మవారి వీరవిహారం!
దశహస్తాలతో దుష్టశక్తులపై సమరం,
దుష్టుల గుండెల్లో భయం — ధర్మానికి జయం!
చిరునవ్వుతో చీకటిని వెలుగుగా మార్చి,
సృష్టికే శ్రీకారం చుట్టిన కూష్మాండ మాత!
అష్టభుజాలతో ఆయుధాలు ధరించి,
భక్తులకు ఆయురారోగ్య ఐశ్వర్యాలనొసగే జగన్మాత!
స్కందమాత — కార్తికేయుని మాత, కరుణామయి,
ఒడిలో బాల షణ్ముఖునితో మాతృప్రేమకు ప్రతీక!
వాత్సల్యానికి, కరుణకు నిలువెత్తు నిదర్శనం,
భక్తుల హృదయాల్లో కొలువుండే దివ్య స్వరూపం!
కాత్యాయనీ — దేవతల తేజస్సుల సమ్మేళన రూపం,
కాత్యాయన మహర్షి తనయగా అవతరించిన దివ్య స్వరూపం!
మహిషాసురుని సంహరించి ధర్మాన్ని నిలిపిన తల్లి,
దుష్టశిక్షణకు సాక్షాత్తు మహాశక్తి — కాత్యాయనీ!
కాలరాత్రి — నల్లని శరీర ఛాయ,
విరబోసిన కేశాలు,
భయంకర రూపంలో మెరిసే దివ్య తేజస్సులు!
గార్ధభ వాహనంపై కాలరాత్రి విహారం,
భక్తుల పాలిట శుభాలను అందించే అమ్మవారి అనుగ్రహం!
మహాగౌరి — గంగాజల అభిషేకంతో దివ్యకాంతులీనే రూపం,
చంద్రుని వెన్నెలను తలపించే మహాగౌరి స్వరూపం!
తెల్లని వస్త్రాలు, వృషభ వాహనం,
భక్తులకు సుఖశాంతులనొసగే కరుణామయి రూపం!
సిద్ధిదాత్రి — సిద్ధులను ప్రసాదించే సర్వశక్తి స్వరూపం,
సిద్ధిదాత్రిగా వెలసిన అమ్మవారి దివ్యరూపం!
పరమశివునికి అర్ధనారీశ్వర రూపాన్ని ప్రసాదించిన తల్లి,
సకల సిద్ధులకు మూలమైన జగన్మాతవు నీవే తల్లి!
నవ రూపాలు — ఒకే ఆదిశక్తి మహిమాన్వితం!
నవదుర్గల నామస్మరణే భక్తులకు దివ్య శుభమంగళం!
ఆదిశక్తి తొమ్మిది రూపాలు — సమస్త లోకాల రక్షణ కవచాలు

**రచన**
**శివ్వాం. కిరణ్ కుమార్**
**ప్రధానోపాధ్యాయులు**
**డి. ఎ. వి. పబ్లిక్ స్కూల్**
**అనకాపల్లి**



# బతుకమ్మ తెలంగాణ ఆత్మ

- బహుజన బతుకమ్మ ఒక సాంస్కృతిక ఉద్యమం
- చెరువులు, కుంటల పునరుద్ధరణతో నీటి ఎద్దడి నివారణకు పోరాడుదాం.
- స్వయం సమృద్ధి, గ్రామీణ అభివృద్ధి, జెన్ జీ ఉద్యమం ప్రధాన లక్ష్యంగా బహుజన బతుకమ్మ.
- అరుణోదయ సాంస్కృతిక సమైక్య గౌరవ అధ్యక్షులు విమలక్క.

**రాయపోల్ అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రకృతి పరిరక్షణ, సామాజిక సమానత్వానికి ప్రతిబింబంగా జరుపుకోవాలని అరుణోదయ సాంస్కృతిక సమైక్య గౌరవ అధ్యక్షులు విమలక్క అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు .ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న, డిసిసి జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షా రెడ్డి, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, సామాజిక ఉద్యమ నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు రామచంద్రం, ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చేబర్తి యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన బతుకమ్మ ఒక సాంస్కృతిక ఉద్యమం" అనే నినాదంతో ప్రజల సమస్యలపై చైతన్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చెరువులు, కుంటలను పునరుద్ధరించి నీటి ఎద్దడిని నివారించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించాలని సూచిస్తున్నారు. అవినీతి, నిరుద్యోగం, అధిక ధరలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జెన్ జీ యువతకు సంఘీభావంగా నిలవాలని, విద్యా, వైద్య రంగాలు ప్రభుత్వ నిర్వహణలో ఉండాలని డిమాండ్ చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ తదితర దేశాలపై సాగిస్తున్న యుద్ధాలను ఖండిస్తూ, యుద్ధాల వల్ల ఏర్పడుతున్న సంక్షోభాలను నివారించేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వెలివాడలను తొలివాడలుగా గుర్తించి, ఊరు-వాడ అనే తేడా



లేకుండా ప్రజలంతా కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని కోరుతున్నారు.
పంచభూతాలను కాపాడేది బహుజనులేనని, ప్రకృతి వనరులను పరిరక్షించుకుంటూ బహుళ జాతి సంస్థల దోపిడీని అడ్డుకోవాలని పేర్కొంటున్నారు. బతుకమ్మ పండుగను కేవలం ఆచారంగా కాకుండా ప్రకృతి పరిరక్షణ, ఉపాధి, సామాజిక సమానత్వం కోసం ప్రజలను చైతన్యపరిచే సాంస్కృతిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కేంద్ర సర్పంచ్ మసంపల్లి రాజు, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింధం శశికాంత్, టిపిటిఎఫ్ నాయకులు రాజులు, ప్రకాష్ రావ్, ఎల్లయ్య, శ్రీనివాస్, సత్తయ్య, శంకర్, గోవర్ధన్, రాజయ్య, పాపిరెడ్డి, నరేందర్, భాస్కర్, కృష్ణ, నర్సింలు గౌడ్, యాదగిరి, విద్యాసాగర్, సత్యం,రాజేశం, అందే భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కిష్టారెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, మహేందర్, సంతోష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కౌన్సిలర్ జంగం గీత వనజాక్షి సంజీవరావు

**మొయినాబాద్, అక్టోబర్ 18(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు విజయనగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. మహిళలంతా కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జంగం గీత వనజాక్షి సంజీవరావు మాట్లాడుతూ...బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆటల్లో పాల్గొని, పాటలు పాడుతూ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. విజయనగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మహిళల సందడి, బతుకమ్మ పాటలతో కాలనీ అంతా కోలాహలంగా మారింది.



## ఒక్క పరుగుకే గిల్ ను వెనక్కిపంపిన ఛత్తీస్‌గఢ్ బౌలర్..

- రంజీ ట్రోఫీలో పునరాగమనం చేసిన శుభ్‌మన్ గిల్ ఘోరంగా విఫలం
- ఛత్తీస్‌గఢ్‌తో మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగుకే క్లీన్ బౌల్డ్
- లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అజయ్ మండల్ బౌలింగ్‌లో వికెట్ సమర్పించుకున్న గిల్
- న్యూజిలాండ్ పర్యటనకు ప్రాక్టీస్ కోసం రంజీల్లో ఆడుతున్న భారత కెప్టెన్
- మరోవైపు, బెంగాల్ జట్టుకు సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ దూరం



**ప్రజాక్షేత్రం:**

టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు రంజీ ట్రోఫీ రీఎంట్రీ కలిసిరాలేదు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన అతను, ఛత్తీస్‌గఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. పంజాబ్ తరఫున ఆడుతున్న గిల్, కేవలం ఒక్క పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఛత్తీస్‌గఢ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అజయ్ మండల్ అద్భుతమైన బంతితో అతడిని క్లీన్ బౌల్డ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.
మొహాలీలోని కొత్త పీసీఏ స్టేడియంలో ఆదివారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టులో గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇన్నింగ్స్ 27వ ఓవర్‌లో బౌలింగ్‌కు వచ్చిన అజయ్ మండల్.. తన మూడో బంతికే గిల్‌ను బోల్తా కొట్టించాడు. బంతి లైన్ ను అంచనా వేయడంలో పూర్తిగా విఫలమైన గిల్, దాన్ని అడ్డుకోలేకపోయాడు. బంతి నేరుగా బ్యాట్, ప్యాడ్ మధ్యలో నుంచి దూసుకెళ్లి మిడిల్ స్టంప్‌ను గిరాటేసింది. దీంతో కేవలం 5 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగుకే గిల్ తన ఇన్నింగ్స్‌ను ముగించాడు. భారత జట్టు త్వరలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. ఈ కీలక పర్యటనకు ముందు రెడ్ బాల్ క్రికెట్‌లో తగినంత ప్రాక్టీస్ పొందాలనే ఉద్దేశంతోనే గిల్ ఈ రంజీ మ్యాచ్‌లో ఆడేందుకు నిర్ణయించుకున్నాడు. సీజన్‌లోని తొలి మ్యాచ్‌కు దూరంగా ఉన్న అతను, ఈ మ్యాచ్ కోసం ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చాడు. కానీ, ఊహించని విధంగా విఫలం కావడం అభిమానులను నిరాశపరిచింది. న్యూజిలాండ్ పర్యటనలో భారత జట్టు 5 వన్డేలు, 2 టెస్టులు ఆడనుంది. 2027 వన్డే ప్రపంచకప్‌కు సన్నాహకంగా, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC) ఫైనల్ రేసులో నిలవడానికి ఈ సిరీస్ భారత్‌కు చాలా కీలకం. అయితే, గిల్ తొలి మూడు వన్డేల్లో మాత్రమే ఆడి, టెస్ట్ సిరీస్‌కు సంసిద్ధం కావడానికి చివరి రెండు వన్డేలకు దూరం కానున్నట్లు సమాచారం.
ఇదిలా ఉండగా, మరోవైపు సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ బెంగాల్ తరఫున సర్వీసెస్‌తో జరుగుతున్న మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో సోదరుడు మహమ్మద్ కైఫ్ జట్టులోకి వచ్చాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భారత జట్టులో చోటు కోల్పోయిన షమీ, న్యూజిలాండ్ పర్యటనకు కూడా ఎంపిక కాలేదు. అయితే, దేశవాళీ క్రికెట్‌లో మాత్రం అతను నిలకడగా రాణిస్తున్నాడు.

## వైభవ్ విషయంలో గంభీర్.. ధోనీ విషయంలో గంగూలీ.. యాజమాన్యంలో ఎంత తేడా!

- వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీకి రాని ఆడే అవకాశం
- అతను మరికొంత కాలం వేచి చూడాలని స్పష్టం చేసిన కోచ్ గంభీర్
- ధోనీ విషయంలో గంగూలీ అనుసరించిన వైఖరికి ఇది పూర్తి భిన్నం
- ప్రతిభ ఉన్న యువ ఆటగాళ్లకు వరుస అవకాశాలు ఇవ్వాలన్నది గంగూలీ సూత్రం
- న్యూజిలాండ్ సిరీస్‌లోనైనా వైభవ్‌కు ఛాన్స్ వస్తుందా అనేది ఆసక్తికరం

**ప్రజాక్షేత్రం:**

టీమిండియా యువ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి నిరీక్షణ తప్పడం లేదు. వెస్టిండీస్‌తో ఇటీవల ముగిసిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో జట్టుకు ఎంపికైనప్పటికీ, అతనికి ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడే అవకాశం రాలేదు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. వైభవ్ మరికొంత కాలం వేచి చూడాల్సిందేనని పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఈ నిర్ణయం ఇప్పుడు భారత క్రికెట్ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.
ప్రస్తుతం జట్టులో స్థిరపడిన ఓపెనింగ్ జోడీ అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లకే యాజమాన్యం ప్రాధాన్యత ఇచ్చింది. ఫామ్‌లో ఉన్నంత మాత్రాన తుది జట్టులో చోటు దక్కుతుందని భావించకూడదని, సీనియర్ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం, భద్రతాభావం కల్పించడం ముఖ్యమని కోచ్ గంభీర్ గతంలోనే వైభవ్‌కు వివరించినట్లు తెలుస్తోంది. నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లకే తమ మొదటి ప్రాధాన్యత అని యాజమాన్యం స్పష్టం చేసింది.
ఈ పరిణామం మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ నాయకత్వ శైలిని గుర్తుకు తెస్తోంది. ముఖ్యంగా ఎంఎస్ ధోనీ విషయంలో గంగూలీ అనుసరించిన వైఖరికి, గంభీర్ వ్యూహానికి మధ్య ఉన్న తేడాపై విశ్లేషణలు మొదలయ్యాయి. ధోనీ తన అంతర్జాతీయ కెరీర్ ఆరంభంలో తొలి నాలుగు ఇన్నింగ్స్‌లలో విఫలమైనప్పటికీ, గంగూలీ అతనిపై నమ్మకం ఉంచి వరుస అవకాశాలు కల్పించాడు. ఆ నమ్మకాన్ని నిలబెడుతూ ధోనీ పాకిస్థాన్‌పై 148 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో చెలరేగి తన కెరీర్‌ను గొప్పగా మలుచుకున్నాడు.
ఒక ఆటగాడిని ఎంపిక చేశాక, వారిపై ఒత్తిడి తగ్గించి సహజంగా రాణించేందుకు కనీసం పది మ్యాచ్‌లైనా అవకాశాలు ఇవ్వాలన్నది గంగూలీ సిద్ధాంతం. ప్రతిభావంతులైన యువకులకు అండగా నిలబడితేనే వారు భవిష్యత్ స్టార్లుగా ఎదుగుతారని దాదా బలంగా నమ్మేవాడు. ఇప్పుడు టీమిండియా తదుపరి న్యూజిలాండ్‌లో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లోనైనా వైభవ్ సూర్యవంశీకి యాజమాన్యం అవకాశం ఇస్తుందా? లేక గంభీర్ తన వ్యూహానికే కట్టుబడి ఉంటాడా? అనేది ఆసక్తికరంగా మారింది.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394